www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 14   సంచిక : 256   బుధవారం, మే 28, 2025 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## భూ భారతి
# పేద రైతులకు చుట్టం

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్,మే27:** భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.

వివరాలు 2లో

## ఉగ్రవాద ముల్లునే
# ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచి పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ



**గాంధీనగర్, మే 27:** భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి

వివరాలు 2లో

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?



వివరాలు 2లో

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



వివరాలు 2లో

## ఘనంగా పద్మ పురస్కారాలు
### - అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ



**/న్యూఢిల్లీ, మే 27:** దిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదా నోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను

వివరాలు 2లో

## 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు
### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




**హైదరాబాద్,మే27:** రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ. లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించను న్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టు కున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.



## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష
### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్

**న్యూఢిల్లీ,మే27:** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభు త్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా

వివరాలు 2లో



వివరాలు 2లో

## సింగరేణి జాగృతి ఆవిర్భావం
### - కోఆర్డినేటర్లను నియమించిన కవిత

## ఈ మహానాడు చరిత్ర
# సృష్టించబోతోంది

- కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నాం
- సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం
- ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం బాగా కలిసి వచ్చింది
- పీక కోస్తున్నా.. జై తెలుగుదేశంఅన్న చంద్రయ్య మనకు స్ఫూర్తి
- మహానాడు వేదికగా అధ్యక్షుడు చంద్రబాబు తొలి పలుకులు



**కడప,మే27:** దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం

వివరాలు 2లో

# ఎసిబి పేరుతో బెదిరింపులు

వివరాలు 2లో

## ఘనంగా పద్మ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రదానం చేశారు. సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘ వేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డు లను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు.

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?



హైదరాబాద్,మే27: కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణ యించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజ రు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకు న్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివ రగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది.

## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించ డానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరా టం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూని వర్సిటీ- స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వే షన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## ఎసిబి పేరుతో బెదిరింపులు

**- కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్**

/హైదరాబాద్,మే27: అవినీతి నిరోధకశాఖ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రం గా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

## భూభారతి పేద రైతులకు చుట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

## ఉగ్రవాద ముల్లునే పెరిపడేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళు _న్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి


- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



/హైదరాబాద్,మే27: నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ--÷--నతో పాటు- పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ- సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ-, హనుమకొండ తోపా టు- వరంగల్ రూరల్ చుట్టు- పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేములవాడలలో దాదాపు రెండు గంటలపాటు- వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటము నిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు- పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు- దంచికొట్టింది. దీంతో కొండగట్టు-లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట - గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు.

## సింగరేణి జాగృతి ఆవిర్భావం

- కోఆర్డినేటర్లను నియమించిన కవిత



/హైదరాబాద్,మే27: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ-బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని

## ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమానమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప

## ఇల్లు కాలిపోయిన నిరుపేద దళిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



**భూపాల పల్లి ప్రతినిధి మే 27 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: రేగొండ మండలం తిరుమల గిరి గ్రామానికి చెందిన మల్యాల రామకృష్ణ గారి ఇల్లు మూడు రోజుల క్రితం కరెంట్ షాట్ సర్కిట్ తో ఇల్లు మరియు ఇంటిలోని సామాను మొత్తం కాలిపోవడం జరిగింది వారి పరిస్థితిని తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికీ నిత్యవసర సరుకులు, మరియు 25 కిలోల రైస్ బ్యాగ్ అలాగే బట్టలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఆలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి మరియు వారి పిల్లను చదివిపించడానికి కూడా మా ఫౌండేషన్ ద్వారా మీ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు

## ఫ్లైఓవర్ స్టెప్స్ ను పరిశీలించిన నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 27, (పీపుల్స్ న్యూస్ ) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్ దగ్గరలోని ఫ్లైఓవర్ స్టెప్స్ సోమవారం సాయంత్రం ఒకసారిగా కుప్ప కూలిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలాన్ని మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయమై మాట్లాడారు. బాధితులకు చికిత్స కోసం తగిన సహాయం వెంటనే అందించవలసిందిగా సూచించారు. ఈ వంతెన నాణ్యత , మెట్ల పునర్నిర్మాణం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పనులు చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,కుక్కల రమేష్, మట్టే ప్రసన్నకుమార్, యూసఫ్ , బాకీ, అరుణ్, కిట్టు, హమీద్, ఎజాజ్, శ్రీను ,రాజ పటేల్, చంద్రశేఖర్ ,మధు, రమణ, భరత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణే లక్ష్యంగా ఫాగింగ్ ని నిర్వహించాం

### కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్



**అడ్డగుట్ట, మే 27, (పీపుల్స్ న్యూస్ ) :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యగా అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మాసివ్ ఫాగింగ్ ఆపరేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. దానికి సంబంధించిన కార్యక్రమాన్ని ఎంటామాలజీ విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి కార్పొరేటర్ లాంచనంగా అడ్డగుట్టలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలతో సర్కిల్ పరిధిలోని ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ గా అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దోమల నివారణే లక్ష్యంగా ఫాగింగ్ ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజానికి ప్రజల సహకారం కూడా అవసరమని, కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో సామాజిక బాధ్యతగా భాగస్వాములై వారి వారి ఇండ్ల చుట్టూ అపరిశుభ్రత లేకుండా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలను పాటిస్తే బాగుంటుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, ఎంటమాలజీ ఏఈ సునీత, సిబ్బంది యూనిస్ ,దాస్, ఇర్ఫాన్, హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ కాలనీలో ఉచిత మజ్జిగ పంపిణీ




**కూకట్ పల్లి, మే 27 , (పీపుల్స్ న్యూస్) :** ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రయాణికులు మజ్జిగ సేవించి ఉపశమనం పొందుతున్నారని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వేసవి కాలం సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని కూకట్ పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్ వారి కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత నెల రోజులుగా వారి అమ్మా నాన్న అయిన దాసరి శ్రీనివాస్ రావు మైనేని ప్రసన్న జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై మజ్జిగ , అరటి పండ్లు ను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు, వ్యాపార సముదాయంలో పనిచేసేవారు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ప్రతి రోజు 700 నుంచి 900 వందల మంది వరకు మజ్జిగను సేవిస్తున్నారన్నారు. మానవ సేవే మాధవ సేవ" మానవత దృక్పదంతో వేసవి పొడవునా మజ్జిగ పంపిణీ చేస్తున్న రాహుల్ ప్రదీప్ ను వారి స్నేహితులు తెల్ల హరికృష్ణ, బుల్లెట్ రవి, రాకేష్, టెన్ టీవీ హరి, అర్జున్, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శంకరయ్య తదితరులను ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, కాశీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న ఆటవీ శాఖ శిక్షణార్ధులు

### శిక్షణ పొందె ఆటవీ బీట్ ఆఫీసర్లు.




**ములుగు ప్రతినిధి మే 27(పీపుల్స్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ, నుండి 33 జిల్లాల వారి యొక్క శిక్షణలో భాగంగా, క్షేత్ర స్థాయి పర్యాటనలో, మంగళవారం వనదేవతలను, దర్శించుకొని, తరువాత చిలకలగుట్ట అటవీ సమీపంలో,ఆటవి సంరక్షణలో భాగంగా తీసుకునే చర్యల కోసం తెలుసుకున్నారు. అటవీ ట్రైనింగ్ బీట్ ఆఫీసర్ల శిక్షణ అనేది, అటవీ శాఖలో పని చేసే బీట్ ఆఫీసర్లకు, అందించే శిక్షణ కార్యక్రమం ఈ శిక్షణలో అటవీ సంరక్షణ వన్యప్రాణుల రక్షణ అక్రమ రవాణా నివారణ మరియు, ఇతర అటవీ సంబంధిత పనులపై, శిక్షణ ఇవ్వబడుతుంది.అటవీ సంరక్షణ అంటే అటవీ ప్రాంతాలను, ఎలా కాపాడాలి.! అటవీ సంపదను ఎలా కాపాడుకోవాలి.! అనే అంశాలపై, శిక్షణ ఇస్తారు. వన్యప్రాణుల రక్షణ అడవి ప్రాంతాల్లో, ఉండే వన్యప్రాణులను, రక్షించుకోవడానికి, వాటిని కాపాడడానికి అవసరమైన పనులను, గురించి శిక్షణ ఇస్తారు. అక్రమ రవాణా, నివారణ,అక్రమంగా అటవీ ఉత్పత్తులను, తరలించకుండా నివారించడానికి, అవసరమైన శిక్షణ ఇస్తారు. అటవీ సంరక్షణలో బీట్ ఆఫీసర్లను, మరింత సమర్థవంతం చేయడమే, శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యం. వారు అటవీ సంరక్షణలో, తమ పాత్రను మరింత బాధ్యత యుతంగా పోషించగలిగేలా, శిక్షణ ఇస్తారు. అటవీ సంపదను రక్షించడంలో, అటవీ చట్టాలను, అమలు చేయడంలో, బీట్ ఆఫీసర్లను అవసరమైన నైపుణ్యాలను, పెంపొందించడమే, శిక్షణ లక్ష్యం. అటవీ శాఖలో ఇతర సిబ్బందికి కూడా, శిక్షణలు నిర్వహిస్తారు. ఉదాహరణకు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్లు, సెక్షన్ ఫారెస్ట్ ఆఫీసర్లు, మరియు డిప్యూటీ రెంజ్ ఫారెస్ట్ ఆఫీసర్లు అటవీ శాఖలో శిక్షణను, క్రమం తప్పకుండా అందిస్తూ, సిబ్బందికి నైపుణ్యాంం పెంపొందిస్తారు. అటవీ శాఖలో, శిక్షణను అందించడం ద్వారా అటవీ సంరక్షణ లో,మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఊరట్టం సెక్షన్ ఆఫీసర్ సాగర్ రెడ్డి, బిట్ ఆఫీసర్ శ్రీనాథ్, సీతారం నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు...

# బక్రీద్ పండుగను శాంతియుతంగా, పరిశుభ్రంగా జరుపుకోవాలి

### హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్.









**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మే 27, (పీపుల్స్ న్యూస్ )** హైదరాబాద్ నగరంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా, పరిశుభ్రంగా జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్ అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం ఆడిటోరియంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక, జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, టీజీఎస్పీడిసిఎల్, జలమండలి విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి లా అండ్ ఆర్డర్ అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ రఘు ప్రసాద్, ఆర్టీఓ -2 సీజెడ్ ఖైరతాబాద్ డాక్టర్ మల్లేశ్వరి, అదనపు డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ డాక్టర్ బాబు బేరి, రంగారెడ్డి జిల్లా వెటర్నరీ పశుసంవర్ధక అధికారి డి. సోమి రెడ్డి, ఎస్ఈ , ఓపీ హైదరాబాద్, జలమండలి అధికారులు, అనేక మంది పోలీసు, వెటర్నరీ సిబ్బందితో పాటు, ఎమ్మెల్యేలు మజిద్ హుస్సేన్ (నాంపల్లి), కౌసర్ మోహియుద్దీన్ (కార్వాన్), జుల్ఫికర్ అలీ (చార్మినార్), జాఫర్ హుస్సేన్ మేరాజ్ (యాకుత్‌పురా), ఎమ్మెల్సీ మీర్జా రహమత్ అలీ బేగ్, మత పెద్దలు ఖురేషీలు, మౌలానాలు హాజరయ్యారు.ఈ సమావేశంలో సి.వి. ఆనంద్ మాట్లాడుతూ జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ,భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే హైదరాబాద్ నగర కమిషనరేట్ చుట్టూ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని కమిషనర్ ప్రజలను కోరారు, వాహనాలను ఆపడానికి లేదా తనిఖీ చేయడానికి ప్రభుత్వ అధికారులు , చట్ట అమలు సంస్థలకు మాత్రమే అధికారం ఉందని నొక్కి చెప్పారు.సమన్వయ సమావేశములో వివిధ శాఖలకు పలు సూచనలు చేశారు. పశు సంవర్ధక శాఖ , జీహెచ్ఎంసీ, అన్ని తనిఖీ కేంద్రాలలో 24/7 పశువైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. బక్రీద్‌కు ముందు అన్ని ప్రాంతాలలో వీధి కుక్కలను పట్టుకునే బృందాలను మోహరించాలని వారికి సూచించారు. జంతువుల కళేబరాల తరలింపు కోసం ప్రతి ఇంటికి పారవేసే కవర్లను సరఫరా చేయాలన్నారు. పండుగ రోజున వ్యర్థాలు, కళేబరాల సేకరణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యర్థాల సమర్థవంతమైన సేకరణ , పారవేయడం కోసం తగిన వాహనాలు, టిప్పర్లు , జేసీబీలను అందించాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తొలగించడానికి తగినంత సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పండుగ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాను నిర్ధారించే బాధ్యత వారికి అప్పగించారు. పండుగ సమయంలో మురుగునీటి వ్యవస్థలను పర్యవేక్షించి, నిర్వహించాలన్నారు. నిరంతర నీటి సరఫరాను నిర్ధారించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో తగినంత డ్రైవర్లు, మెకానిక్‌లు , క్రేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.

**మత పెద్దలు మరియు కమ్యూనిటీ ప్రతినిధుల విజ్ఞప్తి:**
సమావేశంలో, ముస్లిం మత పెద్దలు , కమ్యూనిటీ ప్రతినిధులు జంతు వ్యర్థాలను కేవలం నిర్దిష్ట ప్రాంతాల్లోనే పారవేయాలన్నారు. వీధులను శుభ్రంగా ఉంచాలని, పోలీసులు, ఇతర శాఖల అధికారులతో సహకరించాలని అందరినీ కోరారు. నగర "గంగా-జమునా తెహజీబ్" (మిశ్రమ సంస్కృతి)ని నిలబెట్టడం , శాంతిని కాపాడటం సమిష్టి బాధ్యత అని వారు నొక్కి చెప్పారు.జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అదనపు పారిశుధ్య బృందాలు , వార్డులు, మసీదుల సమీపంలో వ్యర్థాల సేకరణ వాహనాలను మోహరించడం వంటి విస్తృతమైన పారిశుధ్య చర్యలను వివరించారు. చెత్త సంచులు సిద్ధంగా ఉంటాయన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు చురుకుగా తమ విధులు నిర్వహిస్తారని ఆయన ధృవీకరించారు. తనిఖీ కేంద్రాలలో కేవలం నియమించబడిన పోలీసు సిబ్బంది, జీహెచ్ఎంసీ , పశుసంవర్ధక శాఖ సిబ్బంది మాత్రమే ఉంటారని స్పష్టం చేశారు. హైదరాబాదు సిటీ పోలీసు తరపున మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సమన్వయ యంత్రాంగం, నిరంతర సహకారం , ముందస్తు చర్యల ద్వారా, ఏవైనా సమస్యలు వచ్చినచో పరిష్కరించడంలో ఎంతగానో సహాయపడుతుందని, తద్వారా నగర నివాసితులందరూ సున్నితమైన, సురక్షితమైన , ఆనందకరమైన బక్రీద్‌ను జరుపుకుంటారని ఆయన తెలిపారు.

# తెలంగాణ సాధనలో కళాకారులది ప్రధాన పాత్ర







**హైదరాబాద్ : మే 27, (పీపుల్స్ న్యూస్ )** తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులని పలువురు నేతలు అన్నారు. మంగళవారం కొమురవెల్లి లోని హెూటల్ వన్ లొ జరిగిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ సమావేశంలో వివిధ రంగాల కళాకారులు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పాటు ఎనలేని కృషిచేశామన్నారు. 30 సంవత్సరాలుగా కలకు జీవం పోస్తూ ఎవరికి వారికి జీవిస్తున్న మనం ఇప్పుడు ఒకటై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు ఎటువంటి చేయూతలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా కళాకారులను ఆదుకోవాలని వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి 500 గజాల భూమిని కల్పించి కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలన్నారు. వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇచ్చి, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలన్నారు. కళాకారులకు ఆరోగ్య భీమా ఇస్తూ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కమిటీని ప్రకటించడం జరిగింది అధ్యక్షుడిగా పత్తిపాటి రమణాకర్,ప్రధాన కార్యదర్శిగా సత్తార్ బాయ్,కోశాధికారిగా గజ్వేల్ వేణు, ఉపాధ్యక్షులుగా జివిల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ సలహాదారులుగా దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్, అంతడుపుల నాగరాజ్, అభినయ శ్రీనివాస్, కోదారి శీను, అంబటి వెంకన్న, బైరాగి మోహన్, కళాంజలి రాజేష్, దత్తాత్రేయ, చికోడు నరసింహులు, కాదూరి గణేష్,వస్పరి విష్ణు, కాపర్తి మల్లికార్జున్ ఉన్నారు. కోర్ కమిటీ సభ్యులుగా జడల రమేష్,మాట్ల తిరుపతి, శంకర్ బాబు, వడ్లకొండ అనిల్, బుర్ర సతీష్, పొద్దుపొడుపు శంకర్, మాంకాల ప్రసాద్, మల్లిక్ తేజ,పాత శ్రీధర్, గణ శ్యామ్, బుర్ర నటరాజ్, ఓరుగంటి శేఖర్, కోడం సంతోష్, తేలు విజయ, వినోద్, విజువల్ శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బిఆర్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి , గొల్లపల్లి ఆంజనేయులు కళాకారులను శాలువలు మేమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## ఉగ్రవాదులకు సపోర్ట్ చేస్తున్నటువంటి వాళ్లను అరికట్టాలి






**కూకట్ పల్లి, మే 27, (పీపుల్స్ న్యూస్ ) :** దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థలు, మన దేశంలోనే ఉంటూ ఉగ్రవాదులకు సపోర్ట్ చేస్తున్నటువంటి వాళ్లను అరికట్టాలని మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి, కూకట్పల్లి బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు లు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం సందర్భంగా భారత త్రివిధ దళాల సేవలను స్మరించుకుంటూ మంగళవారం కూకట్ పల్లి బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో కూకట్ పల్లి మూసాపేట్ చౌరస్తా నుండి చిత్తారమ్మ టెంపుల్ వరకు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు పట్టుకుని తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు మాట్లాడుతూ ప్రజల్లోకి వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలలో అవేర్నెస్ పెరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్జాల పద్మయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, జనసేన నాయకులు కొల్లా శంకర్ , ఎన్ .నాగేంద్ర ,భోగాది వెంకటేశ్వరరావు , పండుగ సూర్య , పులగం సుబ్బు ,రాము , సుదర్శన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఇంటి నెంబర్ 02-008/1A

# అక్రమ నిర్మాణం.!

## G+2 అనుమతి , నిర్మాణం G+4 - గ్రామ కంఠం లో అనుమతులు ఎలా..!



**కుత్బుల్లాపూర్ : మే 27 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం ఇంటి నెంబర్ 02-008/1A లో అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణం జరిగే ఆ స్థలం గ్రామ కంఠం కు సంబంధించినదని కొందరు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నిర్మాణానికి పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు G+2 నిర్మాణానికి అనుమతులు ఇవ్వగా, సదరు యజమాని మాత్రం G+4 నిర్మాణం చేస్తున్నారు. యజమాని ఒకవైపు అక్రమ నిర్మాణం చేస్తూ .. భవన నిర్మాణ సామాగ్రి అయిన ఇటుకలు, ఇసుక వంటి వాటిని రోడ్డు కు అడ్డంగా వేస్తున్నారని ఇప్పటికే స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, సదర నిర్మాణదారుడు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**సెట్ బ్యాక్ నిల్ :**
గాజులరామారంలో చేస్తున్న ఈ నిర్మాణంలో అనుమతులకు మించి అక్రమ నిర్మాణం తో పాటు సెట్ బ్యాక్ ఏమాత్రం లేదు. దీనివలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైర్ ఇంజన్ కూడా ఇంటి చుట్టూ తిరగలేని పరిస్థితులు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం వలన రోజురోజుకు అక్రమ నిర్మాణాలు ఎక్కువ అవుతున్నాయి. నిర్మాణదారుడు నిర్మిస్తున్న స్థలంపై కూడా పలు అనుమానాలు లేకపోలేదు. స్థానికులు తెలుపుతున్న వివరాలు మేరకు గాజులరామారం గ్రామకంఠం పరిధిలోకి వచ్చే ఆ స్థలంలో నిర్మాణ అనుమతులు ఎలా వచ్చాయన్న ప్రశ్న కూడా ప్రజల్లో ఉంది. వీటన్నింటినీ తేల్చాలంటే పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు ముందుకు వచ్చి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ అంతస్తులపై చర్యలు తీసుకోవాల్సిందే..!**
గాజులరామారంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వలన రోజు రోజుకు అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న ఉన్న విషయం వాస్తవమేనని ప్రజలు నమ్ముతున్నాడు. సదరు పట్టణ ప్రణాళిక విభాగప అధికారులు వారి దృష్టిలోకి వచ్చిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే వాటి సంఖ్య తగ్గేదని ప్రజలు భావిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా అక్రమ నిర్మా ణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు. లేనియెడల ప్రభుత్వ అధికారులపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు



# కొంపల్లి మున్సిపల్ లో కలెక్షన్ కింగ్

- నేనే రాజు-నేనే మంత్రి అంటున్న ఎల్లేష్!
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది అక్రమాలకు అంతులేదు!
- ఆయన ఎస్ అంటే సక్రమం.. నో అంటే అక్రమం!:
- పుట్ట గొడుగుల్లా అక్రమ నిర్మాణాలు- పదుల - సంఖ్యలో అనుమతి లేని షెడ్ లు!:
- చోద్యం చూస్తున్న అధికారులు!
- ప్రభుత్వ ఆదాయానికి గండి-కలెక్టర్ దృష్టి సారించాలంటున్న స్థానికులు







**కుత్బుల్లాపూర్ : మే 27 (పీపుల్స్ న్యూస్)** అతడు ఒక ఔట్ సోర్సింగ్ సిబ్బంది..... కానీ టీపీఓకు ఎక్కువ కమిషనర్ కు తక్కువ అన్నట్టుగా కొంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని మొత్తం తను కనుసైగలతో శాసిస్తాడు, అధికారుల ఆదేశాలు గడ్డిపోచతో సమానం అన్నటుగా అక్రమ నిర్మాణాలను సక్రమం చేస్తాడు, తనకు ముడుపులు అందకుంటే అక్రమ నిర్మాణం అంటూ నామమాత్రపు నోటీసులతో నిర్మాణదారులను తన దారికి తెచ్చుకుంటాడు.కొంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని తన జాగిర్ గా మార్చుకుని అధికారుల పేరు చెప్పి అందినకాడికి దండుకుంటున్న కొంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగం లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎల్లేష్ అక్రమ దందా పై కథనం!

ఫ్లోర్ కు ఇంత! ప్రతీ నిర్మాణదారుడు నిబంధనలు పాటిస్తూ, ప్రభుత్వ అనుమతి పొందేలా చూడాలని పదేపదే ముఖ్యమంత్రి సహా ప్రభుత్వ పెద్దలు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పని చేస్తున్న కొందరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేతివాటంతో సదరు నిర్మాణదారులు నిబంధనలు భేఖాతరు చేస్తున్నారు.ప్రదానంగా కొంపల్లి మున్సిపాలిటిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎల్లేష్ అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు!సుధీర్ఘ కాలం నుండి ఇదే ప్రాంతంలో పనిచేస్తుండటం, టౌన్ ప్లానింగ్ అధికారులు తరచూ బదిలీ అవుతుండటం,మున్సిపల్ పరిదిలోని ప్రాంతంపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండటంతో చంటి లోకల్ అన్నట్టుగా ఎల్లేష్ అధికారులను సైతం నియంత్రిస్తూ అక్రమ నిర్మాణాలకు అండగా వుంటున్నాడని వినికిడి!ఏ అక్రమ నిర్మాణానికి నోటీసులు ఇవ్వాలో ఏ నిర్మాణదారుడి నుండి ఎంత వసూలు చేయాలో అతడే నిర్ణయిస్తూ అనుమతులకు మించి ఫ్లోర్ కు లక్ష్మ కు పైగా వసూలు చేస్తున్నాడని, ఈ అక్రమ వసూళ్లలో అధికారులకు ఎవరి స్థాయిలో వాళ్లకు వాటాలు ఏమన్నా అందుతున్నాయో ఏమో అని స్థానికులు భాహటంగా చర్చించుకుంటున్నారు!దూలపల్లిలో అక్రమ షెడ్ లకు అండగా!:కొంపల్లి మున్సిపల్ పరిధిలోని దూలపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్ ల నిర్మాణం చేపడుతున్నా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ ప్రాంతం లో నిర్మిస్తున్న అక్రమ షెడ్ లకు అండగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎల్లేష్ వుంటూ అధికారులను అటువైపు వెళ్లకుండా సదరు నిర్మాణదారులకు అండగా వుంటున్నాడని జోరుగా ప్రచారం జరుగుతుంది!ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకున్నా సరే ఆయన కటాక్షం ఉంటే చాలు అన్నటుగా షెడ్ ల నిర్మాణదారులు ముడుపులు ముట్టజెప్పు తున్నారని వినికిడి.దీంతో కొంపల్లి మున్సిపల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిరాటంకంగా అక్రమ షెడ్ ల పనులు జరుగుతున్నాయి!

**నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు! :**

అక్రమ నిర్మాణాలకు అండగా వుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఓ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కొంపల్లి లో తాను ఆడిందే ఆట -పాడిందే పాట అన్నట్టుగా పనిచేస్తున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి,కమిషనర్ తరహాలో మున్సిపల్ కార్యాలయంలో తానే రాజు తానే మంత్రి అన్నట్టుగా విధులు నిర్వహిస్తున్నా అధికారులు మౌనం గా ఉండటం పలు అనుమానలకు తావిస్తుందని చెప్పవచ్చు! ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కొంపల్లి మున్సిపల్ లో ఎల్లేష్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పోలీసుల సంరక్షణలో తప్పిపోయిన బాలిక

**మియాపూర్, మే 27, (పీపుల్స్ న్యూస్ ) :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం గోపాల్ రావు నగర్ కాలనీలో 8 ఏళ్ల బాలిక తప్పి పోయింది. అయితే బాలికను గుర్తించిన పోలీసులు ఆమెను తమ సంరక్షణ లో ఉంచారు. తన పేరు జ్యోతిక, తల్లిదండ్రుల పేర్లు అఖిల నవీన్ అని చెబుతుందని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఈ పాపను గుర్తిస్తే ఫోన్ నెంబర్ 87 125 68116 సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.




## క్లాస్‌లు ఎగ్గొట్టినా వీసాలు రద్దు విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు

**అమెరికా :** అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థులు, అక్రమ వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా భారత్ సహా యూఎస్‌లో ఉంటున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు జారీ చేసింది.చదువుకోవడానికి అని అమెరికాకు వెళ్లి విద్య సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను



కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి' అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది .ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏదో ఒక వంకతో విదేశీయులను వెనక్కి తిప్పి పంపుతున్నారు అమెరికా అధికారులు. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేస్తూ అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం తన అణచివేతను తీవ్రతరం చేసింది. పాలస్తీనా అనుకూల నిరసనల నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనల వరకూ.. ఇలా ఏదో ఒక కారణంతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ వారిని దేశం నుంచి బహిష్కరిస్తోంది.అమెరికాలో విద్యనభ్యసిస్తున్న 1,000 మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. సోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం మార్చి నుంచి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతోపాటు దేశంలోని 160 కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా అధికారులు రద్దు చేశారు. ఇలా వీసా రద్దైన వారిలో చాలామంది భారతీయులు ఉన్నారు. వీసాల రద్దు లేదా స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవీస్) రికార్డుల నుంచి తొలగింపునకు గురైన అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది భారతీయులేనని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్(ఏఐఎల్ఏ) వెల్లడించింది.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) నూతన కమిటీ నియామకం




**మేడ్చల్ : మే 27 (పీపుల్స్ న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి నేషనల్ ఉమెన్ రైట్స్ కౌన్సిల్( ఎన్జీవో) తెలంగాణ సౌత్ ఇన్చార్జిగా అన్నమనేని ప్రకాష్ రావు, కాప్రా మండల అధ్యక్షులు గా మద్దికుంట జ్ఞానేశ్వర్, కీసర మండల అధ్యక్షునిగా గన్నేరుల సత్యనారాయణ, ఘట్కేసర్ మండల్ ఇన్చార్జిగా దండే రంజిత్, ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బూరుగు వెంకట్రాంరెడ్డి నియమిస్తున్నట్లుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఐలెన్ని శ్రీనివాసరావు మరియు వీరమల్ల సందీప్ రావు మంగళవారం నియామక పత్రం అందజేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా వీరమల్ల సందీప్ రావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆర్టిఏ ఆక్ట్ పైన అవగాహన కల్పిస్తూ వీరి సేవలను గుర్తిస్తూ బాధ్యతలు ఇస్తున్నట్లు శ్రీనివాసరావు మరియు సందీప్ రావు తెలిపారు మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన శ్రీనివాసరావు గారికి మరియు సందీప్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## చరిత్ర సృష్టించిన నేపాలీ షెర్పా.. ఎవరెస్టు శిఖరాన్ని 31వ సారి ఎక్కిన కామి రిటా

**కాఠ్మాండు: నేపాలీ** షెర్పా, ప్రఖ్యాత పర్వతారోహకుడు కామి రిటా చరిత్ర సృష్టించాడు. ఎవరెస్టు శిఖరాన్ని అతను 31వ సారి ఎక్కాడు. అత్యధిక సార్లు ఎవరెస్టును అధిరోహించిన రికార్డును నెలకొల్పాడు. గతంలో తన పేరిట ఉన్న రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఇవాళ ఉదయం 4 గంటల సమయంలో కామిరిటా.. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్టును ఎక్కాడు.గత రెండేళ్ల నుంచి ట్రెక్కర్ కామి రిటా ప్రతి సీజన్‌లో రెండు సార్లు మౌంట్ ఎవరెస్టును అధిరోహించాడు. ఈసారి భారతీయ సైన్యానికి చెందిన దళాన్ని కామి రిటా తీసుకెళ్లాడు. సెవన్ సమ్మిట్ ట్రెక్స్, 14 పీక్స్ ఎక్స్‌పెడిషన్‌లో సీనియర్ గైడ్‌గా కామి రిటా చేస్తున్నాడు. నేపాల్‌లోని సోలుకుంబ్ సమీపంలోని థామే



గ్రామంలో జన్మించాడు. పర్వతారోహణకు అతను జీవితాన్ని అంకితం చేశాడు. 1970, జనవరి 2వ తేదీన అతను పుట్టాడు. చిన్నతనం నుంచి పర్వతాలు ఎక్కాలన్న తపనతో పెరిగాడు. గత రెండు దశాబ్దాల నుంచి కామి రిటా పర్వతాలను అధిరోహిస్తున్నాడు.తొలిసారి 1992లో కామి రిటా మౌంట్ ఎవరెస్ట్ ఎక్కాడు. ఓ బృందానికి అతను సపోర్ట్ సభ్యుడిగా వెళ్లాడు. అప్పటి నుంచి ధైర్యంగా ఎవరెస్టును ఎక్కే ప్రయత్నం చేశాడు. 1994 నుంచి 2025 వరకు కామి రిటా మౌంట్ ఎవరెస్టును 31 సార్లు ఎక్కినట్లు చాంగ్ దావా తెలిపారు. కే2తో పాటు లోసే పర్వతాలను ఒక్కసారి ఎక్కాడు. మనస్లు మూడు సార్లు, చో యూ 8 సార్లు అధిరోహించినట్లు తెలుస్తోంది.

## సరిహద్దుల్లో ఓ పోస్టుకు 'సింధూర్' పేరు.. బీఎస్ఎఫ్ ప్రతిపాదన

**పహల్గాం** ఉగ్రదాడి కి ప్రతీకారంగా ఈ నెల రెండో వారంలో పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీం లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్ ' పేరుతో మెరుపుదాడులు చేసింది. ఏకంగా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో భారత సైన్యం తెగువకు గుర్తుగా సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు 'సింధూర్' పేరు పెట్టాలని భారత సరిహద్దు భద్రతా దళం ప్రతిపాదించింది.మే 10న సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరులైన మరో ఇద్దరి పేర్లను కూడా పరిశీలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మే 10న పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు బీఎస్ఎఫ్ జవాన్లు, మరో



భారత సైనికుడు మరణించారని బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. 'మే 10న మా పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బీఎస్ఎఫ్ దళాలు వాటిని సమర్థంగా ఎదుర్కొంటున్న క్రమంలో బృందంలోని బీఎస్ఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ కోరాం' అని శశాంక్ చెప్పారు.ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్‌తో పోరాడారని శశాంక్ ప్రశంసించారు. అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో మహిళా బీఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు పాక్ డ్రోన్‌లను సమర్థవంతంగా తిప్పి కొట్టారని తెలిపారు. మరోవైపు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడంతో ఉగ్రవాదులు భారత్‌లో చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ వెంబడి వారు చొరబడే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నట్లు చెప్పారు. కాబట్టి భద్రతా దళాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బుధవారం, మే 28, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6


# అక్రమ సెల్లార్ - అదనపు అంతస్తులు

**- పట్టించుకోని టౌన్ ప్లానింగ్.!**
**- నిర్మాణం వైపు పడని అడుగులు.!**
**- భారీ మొత్తంలో ముడుపులు!**




**కుత్బుల్లాపూర్ : మే 27 (పీపుల్స్ న్యూస్)**
భారీ అక్రమ సెల్లార్ అధికారులకు కనిపిస్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని, కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్న అటువైపు తొంగి చూసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇదంతా గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో మైసూర్ బేకరీ కి ఎదురుగా జరుగుతున్న నిర్మాణం గురించి. సదరు నిర్మాణదారుడు G+2 రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని G+4 కమర్షియల్ గా నిర్మిస్తున్నారు. అంతటితో ఆగకుండా ఎలాంటి అనుమతి లేకుండా భారీ సెల్లార్ను నిర్మించారు. ఇంత జరుగుతున్న అధికారుల మౌనం మాత్రం స్థానిక ప్రజలను నివ్వెర పోయేలా చేస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**టార్గెట్లు పెట్టుకుని వసూళ్లు.!**
సర్కిల్ 26 టౌన్ ప్లానింగ్ పరిధిలో అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించే వాటి దగ్గర నుండి లంచాలను వసూలు చేసేందుకు పక్కా ప్రణాళికతోనే ముందుకు వెళుతున్నట్లు ప్రజల విమర్శిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాలు దగ్గర ఒక్కో అంతస్తుకు ఒక్కో రేటు చొప్పున నిర్ణయించి వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ సంపాదనతో నగర శివారులో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెడుతున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. అసలు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల విధులు కేవలం అక్రమ నిర్మాణాలు దగ్గర వసూళ్లు చేయడమేనా..? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా సదరు మైసూర్ బేకరీ కి ఎదురుగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం దగ్గర అధిక మొత్తంలో ముడుపులు ఇచ్చినట్లు ఇంటి యజమాని ప్రచారం చేస్తున్నారు. బాధ్యత కలిగిన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసి దానిపై తగిన చర్యలు తీసుకోవాలని తప్ప, ఆరోపణలు వస్తున్నప్పటికీ మౌనం వహించడం వెనక అర్థం ఏమిటని ప్రజల ప్రశ్నిస్తున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in 27 May 2025 - Page 5
నోటీసులు VS నోట్ల కట్టలు.!?
ఇస్తే ఒకలా... ఇవ్వకపోతే మరోలా.!

**అంతస్తులు పెంచుతుంటే అధికారులకు కనబడవా.!**
అనుమతులు ఇచ్చిన పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న అధికారులకు, కింది స్థాయి అధికారులకు కూడా ఏ నిర్మాణానికి ఎన్ని అంతస్తులకు అనుమతులు ఉన్నాయో.. క్షుణ్ణంగా తెలుస్తుంది. కానీ వారు మాత్రం వాటన్నింటిని పట్టించుకోకుండా అనుమతులకు నిర్మాణాలు చేసి యజమానులు గృహప్రవేశాలు చేసేంతవరకు కూడా వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్న తలెత్తుతుంది. బాధ్యత కలిగిన అధికారులు అయితే అక్రమ నిర్మాణాన్ని కొనసాగకుండా ఆదిలోనే అడ్డుకునే వారని ప్రజలు పేర్కొంటున్నారు. ఒకవైపు అక్రమ సంపాదనకు అలవాటు పడి కేవలం ఒత్తిడికి లోనై మాత్రమే నామమాత్రంగా అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలను సీరియస్ గా తీసుకొని వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు




# టీబీ రహిత తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి డాక్టర్ సంజయ్



**త్రిపురారం, మే 27 :** టీబీ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నల్లగొండ జిల్లా త్రిపురారం పీహెచ్‌సీ వైద్యుడు మాలోతు సంజయ్ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో వంద రోజుల టీబీ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామగ్రామాన టీబీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేవలం దగ్గు ఒక్కటే టీబీ లక్షణం కాదని, ఛాతిలో నొప్పి, చెమటతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, అలసట, నీరసం, గతంలో ఆరోగ్య సమస్యలు, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు రావడం, శరీరంలో ఏ భాగంలోనైనా వాపు రావడం ఇలాంటి లక్షణాలు ఉన్న ఎవరైనా టీబీ పరీక్ష చేయించుకోవాలన్నారు.టీబీ వ్యాదిపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పట్ట గోపాల్‌రెడ్డి, కమలమ్మ, టీబీ సూపర్‌వైజర్ నాగిరెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, సిబ్బంది నూర్జహాన్, యాదమ్మ, గౌతమి, హైమావతి, నలినికాంత్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో విషాదం.. మద్యం అలవాటు మానలేక మహిళ ఆత్మహత్య



**బంజారాహిల్స్, మే 27:** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో విషాదం నెలకొంది. మద్యానికి బానిసైన ఓ మహిళ.. ఆ అలవాటు మానుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డు నెం.5లోని దుర్గాభవానీ నగర్ బస్తీకి చెందిన ముదావత్ మాల్యా, ముదావత్ బుజ్జీ(33) భార్యాభర్తలు. వీరికి నలుగురు పిల్లలు. కొంతకాలంగా బుజ్జీ కల్లుతో పాటు మదయానికి బానిసైంది. కొంతకాలంగా తరచూ మద్యం సేవిస్తూ కుటుంబసభ్యులను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య కలహాలు జరిగాయి. తాగుడు అలవాటు మానుకోవాలని కుటుంబసభ్యులు చాలా ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో వారం రోజుల నుంచి మద్యానికి దూరంగా ఉంటోంది. ఈ క్రమంలోనే తీవ్ర మనోవేదనకు గురైన బుజ్జి సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు జానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మేరకు ఆమె సోదరుడు జానీ జూబ్లీహిల్స్ పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ.. జూన్ నుంచి నిర్వహణ



**సుల్తానాబాద్ రూరల్, మే 27:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించిన నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సిహెచ్ గిరిజ అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గరేపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ గిరిజ మాట్లాడుతూ.. పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న గురుకుల విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో యుఎన్ ఎక్స్ట్ సంస్థ ఆధ్వర్యంలో 90 గంటలు తరగతి గదిలో ప్రత్యక్షంగా, 75 గంటలు సెల్ఫ్ లర్నింగ్ విధానంలో శిక్షణ ఉంటుందన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, లైవ్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, హెచ్ఆర్ సంబంధిత విషయాల్లో స్కిల్స్, ఇంటర్వ్యూ అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.జూన్ మూడో వారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల పూర్వ విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలిసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సబ్సిడీపై జీలుగ విత్తనాలు : షాద్ నగర్ వ్యవసాయ శాఖ



**షాద్ నగర్ టౌన్, మే 27:** వర్షాకాల పంటల సాగుకు సంబంధించి రైతులకు పచ్చిరొట్ట ఎరువులను సబ్సిడీపై ఇవ్వనున్నట్లు షాద్ నగర్ వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏడీఏ నిశాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. క్వింటాల్ రూ. 14250ఉండగా 50శాతం సబ్సిడీతో రూ. 7125లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30 కేజీల పచ్చిరొట్ట ఎరువులకు గాను రైతులు రూ.2137.50లను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పచ్చిరొట్ట ఎరువులు అవసరమైన రైతులు పట్టా పాస్ బుక్ తో పట్టణంలోని కేశంపేట్ రోడ్ లో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం-2లో సంప్రదించి 30 కేజీల బ్యాగ్ కు గాను రూ.2137.50చెల్లించి తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వియం చేసుకోవాలని కోరారు.రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు షాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. షాబాద్ సహకార సంఘం కార్యాలయంలో ఈ వానకాలం సీజన్ కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. షాబాద్ మండలానికి 75 క్వింటాళ్లు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. 28వ తేదీ నుంచి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆపరేషన్ కగార్ ఆపాలి.. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి : నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ :** కర్రెగుట్టల్లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ ఆపాలి.. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ కేంద్రంలోని ప్రభుత్వాలు వెనకటి నుండి కార్పోరేట్ల తరపున తప్ప సామాన్యుల తరపున ఆలోచన చేయడం లేదని ధ్వజమెత్తారు. తమకు తోచిందే అమలు చేస్తాం .. అధికారం ఉంది కాబట్టి ఇష్టారాజ్యంగా పోతాం అన్నట్లు కేంద్రం వ్యవహరిస్తున్నది తప్పితే ప్రస్తుత తరం తరపున ఆలోచన చేయడం లేదు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.వరంగల్ బహిరంగసభలో కేసీఆర్ మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి చర్చలు చేయాలని కోరడం జరిగింది. మన దేశ పౌరులను మనమే కాల్చుకోవడం మంచిది కాదని కేంద్రానికి వివరించినా వారు ఎందుకో ఈ దిశగా ఆలోచించడం లేదు. వ్యవస్థలో భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి.. వాటిని సహించం అనడం మంచి పద్దతి కాదు. ముకుళిత హస్తాలతో విన్నవిస్తున్నాం.. మావోయిస్టులతో చర్చలు జరపాలి. బీజేపీ కాంగ్రెస్ రహిత భారతదేశం అని పిలుపునిచ్చింది .. కానీ ఆ కాంగ్రెస్ పార్టీ వంద సీట్లకు చేరుకున్నది అని నిరంజన్ రెడ్డి తెలిపారు.2026 మార్చి వరకు మావోయిస్టులను ఏరివేస్తాం అన్న నిర్ణయం సరికాదు.. వ్యక్తులను నిర్మూలించడం ద్వారా ఆలోచనలను నిర్మూలించలేరు. ఉన్నత విద్యావంతులు ఎంతో మంది అటు వైపు ఆకర్షించబడుతున్నారు అన్న విషయం ఎందుకు కేంద్రం ఆలోచించడం లేదు..? అక్కడ చంపుతున్న జ్ఞాన సంపదను తిరిగి మనం ఎలా సాధించగలం..? 22 విద్యార్థి సంఘాలు చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరారు.. అనేక పార్టీలు, ప్రజాసంఘాలు చర్చలు జరపాలని కోరుతున్నాయి. కానీ కేంద్రం కనీసం ఆ దిశగా ఆలోచన చేస్తామని కూడా ప్రకటించడం లేదు ఎందుకు..? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.ఉగ్రవాద మూకలను ఏరివేయాలని యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఏకతాటిపై నిలబడి కేంద్రానికి, మన సైన్యానికి మద్దతు ఇచ్చింది. కానీ అమెరికా అధ్యక్షుడు రెండు దేశాలను ఒప్పించి కాల్పుల విరమణకు ఒప్పించాం అని ప్రకటించాడు. మరి దేశంలోని మావోయిస్టులతో ఎందుకు కేంద్రం చర్చలు జరపడం లేదు..? మావోయిస్టుల మూలంగా అభివృద్ధి ఆగిపోయింది అన్న వాదన అసంబద్దమైనది. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నాలుగు దశాబ్దాల మావోయిస్టులు ఉన్నారు.. అంతకుముందు మూడు దశాబ్దాలు అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారు..? అని మాజీ మంత్రి ప్రశ్నించారు.

# నిలిచిన రక్త పరీక్షలు రోగులకు తప్పని తిప్పలు



**రామవరం, మే 27 :** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ దయాగ్నోస్టిక్స్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రాల్లో రక్త, మూత్ర, థైరాయిడ్, లివర్, కిడ్నీ, హార్మోన్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి 134 రకాల పరీక్షలు నిర్వహించేవారు. వేలకు వేలు పెట్టి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలను నిర్వహించేవారు.కానీ ప్రస్తుత పాలకుల నిర్లక్ష ధోరణి వల్ల చాలా పరీక్షలు ఆగిపోయాయి. రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ రక్త పరీక్షలు నిలిచిపోయాయి. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారం మార్గాలను చూపించడంతో పాటు వారిలో ఎక్కువ మంది ఎదుర్కొనే ముఖ్యమైన థైరాయిడ్ పరీక్ష తోపాటు, హార్మోన్ లోపం వల్ల ఏర్పడే విటమిన్ లకు సంబంధించిన పరీక్షలు, కిడ్నీకి సంబంధించిన క్రియాటిన్ పరీక్షలు నిర్వహించి మందులను ఇచ్చేవారు.గత కొన్ని రోజులుగా ఈ పరీక్షలను నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఖరీదైన ఈ పరీక్షలు చేయించుకోలేక సతమతమవుతున్నారు. గత 15 రోజులుగా పరీక్షలు ఆగిపోయాయని, రోజు ఆయా కేంద్రాల చుట్టూ తిరగవలసి వస్తుందని రోగులు వాపోతున్నారు. గతంలో అధికారులు నెలవారి సమీక్ష నిర్వహించి రక్త పరీక్షలకు సంబంధించిన కిట్స్, ఇతర కెమికల్స్ ను సిద్ధంగా ఉంచేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై టీడీ హబ్ మేనేజర్ నిజాముద్దీన్‌ను వివరణ కోరగా 15 రోజులుగా పరీక్షలు ఆగిపోయిన మాట వాస్తవమేనని, పరీక్షలకు కావాల్సిన కన్జంబుల్స్ లేవని, ఆర్డర్ పెట్టామని, ముంబై నుంచి రావాల్సి ఉందని, రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావచ్చు అని తెలిపారు.

# మూడురోజులు భారీ నుంచి అతిభారీ వానలు.. ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



**హైదరాబాద్** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని.. ప్రస్తుతం మహబూబ్‌నగర్, కావలి వరకు విస్తరించాయని.. తెలంగాణ, ఏపీలోని మిగతా ప్రాంతాల్లో విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఒడిశా తీరం వెంబడి వాయువ్య బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి దక్షిణం వైపునకు వంగి ఉందని పేర్కొంది.నెమ్మదిగా ఉత్తరం వైపునకు కదిలే అవకాశాలున్నాయని.. రాబోయే 48గంటల్లో మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. తూర్పు విదర్భపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. ఇప్పుడు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. ఈ క్రమంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. నాలుగు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ కేంద్రం.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం.. బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తామన్న కవిత



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు.సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# శివరాంపల్లి రైల్వే గేటు వద్ద గోడను తొలగించాలి.. రైల్వే అధికారులకు వినతి



**మైలార్‌దేవ్‌పల్లి, మే 27 :** శివరాంపల్లి రైల్వే గేట్ ప్రాంతంలో రోడ్డును మూసివేస్తూ అడ్డుగా నిర్మించిన ప్రహారీ గోడ కారణంగా స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి రైల్వే గేట్ ప్రాంతంలో బ్రిడ్జీ లేదా అండర్ బ్రిడ్జీని నిర్మించాలని కోరుతూ రైల్వే అడిషనల్ మేనేజర్ ఎం.ఎ.రెహమాన్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేటర్ పి.టి.దుర్గాప్రసాద్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే గేట్ నుంచి అనేక మంది ప్రయాణం కొనసాగిస్తారన్నారు. 2022లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దారిని మూసి వేసి గోడను నిర్మించారన్నారు. అప్పటి నుంచి స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ 5%-%6 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తు వెళ్తున్నారన్నారు.ఎ శివరాంపల్లి రైల్వే గేట్(ఎల్‌సీ%-%8) ప్రాంతంలో రోడ్డును మూసివేస్తూ అడ్డుగా నిర్మించిన ప్రహారీ గోడ కారణంగా స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఈ విషయాన్ని గతంలో సైతం రైల్వే అధికారులకు వినతిపత్రం ద్వారా విన్నవించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య ఇంకా అలాగే ఉందన్నారు. వెంటనే ఈ ప్రాంతంలో బ్రిడ్జీ, అండర్ బిడ్జీ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. లేదా గోడను తొలగించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని వినతిపత్రంలో కోరామన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రాముయాదవ్, అక్కెం రఘుయాదవ్, బండ రాజేష్‌యాదవ్, ఎడ్లకాడి, సూర్యం, ఎస్.అశోక్, కవ్వగూడెం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ దార్శనిక నాయకుడు
## నెహ్రూ 61 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల నివాళులు

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ**
**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్ధిపేట జిల్లా :**భారతదేశ తొలి ప్రధానమంత్రి. భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ దార్శనిక నాయకుడు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్కు వద్దనున్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటయోధుడు నెహ్రూ భారతదేశానికి మెరుగైన సేవలు అందించారని అయన దేశానికి అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. నెహ్రూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లౌకికవాదం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించారు అని అన్నారు. స్వాతంత్రంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భారతదేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికంగా టెక్నాలజీ పరంగా ముందుకు తీసుకువెళ్లిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అలాంటి భారతదేశాన్ని ఆర్థికంగా ముందుకు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అదానీ అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. భారతదేశాన్ని మోదీ భ్రష్టు పట్టిస్తున్నాడు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోడీ దాచుకుని దోచు కున్న అవినీతి సొమ్ము అంతా కక్కిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు కలిముద్దీన్ పూజల గోపికృష్ణ తప్పేట శంకర్ రాములు మీసం మహేందర్. ఎల్లం యాదవ గ్యదారి మధు గాయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మంద పాండు రజిని సన మంద వనజ బొగ్గు బాల్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన
## నామినీకి రెండు లక్షల రూపాయల చెక్కు

**ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన నామినీకి రెండు లక్షల రూపాయల చెక్కు**
**యు బి ఐ బ్యాంకు సిద్దిపేట ఆధ్వర్యంలో అందజేత**




**సిద్ధిపేట , ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామానికి చెందిన వల్లెపు పోచయ్యతండ్రి భూమయ్య తేదీ 30-3 2025 రోజున అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగి ంది. వల్లెపు పోచయ్య కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టినటువంటి సామాజిక భద్రత పథకమైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకంలో సంవత్సరంకు 436 రూపాయలతో సిద్దిపేట యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా లో భీమా నమోదు చేసుకున్నందున అతని భార్య వల్లెపు స్వప్న నామిని గా ఉన్నందున ఆమెకు రెండు లక్షల రూపాయల చెక్కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సురేష్ సార్ వారి ఆధ్వర్యంలో ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సురేష్ , సి ఎఫ్ ఎల్ సిద్దిపేట రూరల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, సాయి కృష్ణ, రాకేష్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిసి ఏరియా మేనేజర్ రాజు , బీసీ హరినాథ్, నరసింహ ,పాల్గొనడం జరిగింది.


## ప్రజలకు కుళ్లిన చేపలు,మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం




**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మే 27** సాలూరు పురపాలక సంఘ పరిధిలో కమిషనర్ వారి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ వారి ఆధ్వర్యంలో ప్రజారోగ్య సిబ్బంది రోజువారి విధుల్లో భాగంగా, చేపలు, కోడి మాంసం, వాణిజ్య సముదా యాలలో తనిఖీలు నిర్వహించి 10 కేజీల పాడైన కోడి మాంసాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది 4 కేజీల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే పరిశుభ్రత పాటించని విక్రయదారులకు 6వేల రూపాయల అపరాద రుసుం విధించడం జరిగింది .... తూనికి లలో తేడాను గమనించి సంబంధిత శాఖ వారికి రాతపూర్వకంగా తెలియజేస్తామని వారిని హెచ్చరించడం జరిగింది, ఈ సందర్భంగా సదరు వ్యాపారస్తుల తో సమావేశం నిర్వహించి, మీరు చేస్తున్న వ్యాపార పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (పునర్వినియోగం కానీ ప్లాస్టిక్) ను వాడరాదని, ఆరుబయట చెత్తలు వేయరాదని.. కొలతలలో తేడాలుచేసి ప్రజలను మోసం చేయరాదని, కుళ్ళిన పాడైన, మాంసాన్ని అమ్మ రాదని అలా కాకుండా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకొని తెలియజేయడమైనది.

## పద్మశాలి సమాజ ఎన్నికల్లో కాముని రాజేశ ఘనవిజయం

**సిద్దిపేట పద్మశాలి సమాజ ఎన్నికల్లో కాముని రాజేశ ప్యానల్ గెలుపు**



**సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజానికి ఆదివారం బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరగగా 3,550 ఓట్లకు గాను 2,221 ఓట్లు పోలయ్యా యి.సోమవారం ఉదయం మొదలైన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది.అధ్యక్షులుగా కాముని రాజేశం,ప్రధాన కార్యదర్శిగా సిరిగాది బాల్ రాజు అంబులెన్స్, ఉపాధ్యక్షులుగా పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి,సహాయ కార్యదర్శులుగా గుండు రవితేజ,చిలుక ఆంజనేయులు,కోశాధికారిగా సూరం ప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా పెద్ది శ్రీనివాస్,బైరీ ప్రకాష్,దీకొండ మహేష్, కొండబత్తిని రాజ్ కోటి,పేర్ల రాజేంద్రప్రసాద్,దండే సంతోష్ కుమార్,ఆడేపు నాగరాజు,వీరబత్తిని నగేష్,గొట్టిపాముల జలజ,శ్రీమాల్ సునీత,పుట్ట సంగీత విజయం సాధించారు.ఈ ఎన్నికల్లోఒక ప్యానెల్లో 18 మంది సభ్యులతో రెండు ప్యానెల్లు పోటీ పడగా కాముని రాజేశంకు చెందిన ప్యానెల్లో 16 మంది సభ్యులు భారీ మెజార్టీతో గెలుపొందారు.చేర్యాల మల్లికార్జున్ ప్యానల్ నుండి ప్రధాన కార్యదర్శి,ఈసీ మెంబర్ లు గెలుపొందారని ఎన్నికల అధికారి మామిడాల గౌరీ మోహన్ ధ్రువకరించి ప్రకటించారు.విజయం సాధించిన అభ్యర్థులను శాలువాతో సత్కరించి,స్వీట్లు పంచుకొని అభినందనలు తెలిపారు పద్మశాలి సమాజ సభ్యులు.ఆరోసారి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కాముని రాజేశం మాట్లాడుతూ తన కార్యవర్గంతో కలిసి తమ సమాజాభివృద్ధికి నిరంతరం పాటు పడుతూ పద్మశాలి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.ఈ సందర్భంగా కాముని రాజేశంను వారి కార్యవర్గాన్ని పలువురు అభినందించారు అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు కూడా ఉన్నారు.

# చర్చలకు నేను రెడీ మీరు సిద్ధమా

**ప్రాణహిత ప్రాజెక్టుపై ఉదయం 11 గంటలకు నేను**
**తుమ్మిడిహెట్టికి వస్తా బహిరంగ చర్చకు సిద్ధమా**
**మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సవాలు విసిరిన సిర్పూర్**
**శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:మే 27, లింగయ్య :**కాగజ్ నగర్పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తనపై అవాకులు చివాకులు పేల్చారని, అందుకే సంవత్సరన్నర తర్వాత వారి పేరు ప్రస్తావిస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప 75 సంవత్సరాలు మలిసంధ్య వయసులో, అసహనానికి గురవుతూ గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. అధికారానికి దూరమై, శరీరం సహకరించక, అక్రమ సంపాదన లేక ఆయన అసహనానికి గురవుతున్నారని అన్నారు. పత్తి రైతుల నుంచి సిర్పూర్ లో 10 సంవత్సరాలు అక్రమ వసూళ్లకు పాల్పడింది మీరు కాదా? అని గుర్తు చేశారు. వరి కొనుగోళ్లలో ఒక్క కిలో కూడా కటింగ్ లేకుండా గత రెండు సంవత్సరాలుగా కొనుగోలు జరుపుతావుంటే లేనిపోని ఆరోపణలు చేస్తూ 10 సంవత్సరాలు 10 నుండి 20 కిలోలు కటింగ్ చేయించి అక్రమ సంపాదన అర్జించిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందని తెలియజేశారు. సిర్పూర్ పేపర్ మిల్లును పాడి గేదె లాగా పిండుకొని, కార్మికులను నట్టేట ముంచారని, ఏనాడైనా గుర్తింపు కార్మికుల సంఘం ఎన్నికల గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. తాను అసెంబ్లీలో ప్రస్తావించి, మంత్రులను మరియు అధికారులను కలిసి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నియామకం చేయించడం జరిగిందని, త్వరలో ఎన్నికలు నిర్వహించి పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.పోడు భూముల సమస్య...? పోడు భూముల రైతుల గురించి కోనేరు కోనప్ప మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లేనని తెలియజేశారు. కొండపల్లిలో 2000 ఎకరాలు, డబ్బాలో 2000 ఎకరాలు చొప్పున మొత్తం నియోజకవర్గంలో పదివేల ఎకరాల పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు గత పది సంవత్సరాల్లో మొక్కలు నాటారని దీనికి బాధ్యత ఆనాడు అధికారంలో ఉన్న కోనేరు కోనప్పది కాదా? అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఫారెస్ట్ అధికారులను కట్టడి చేసి ఎక్కడికక్కడ రైతులకు అండగా నిలుస్తూ, పోడు భూములకు రక్షణ కవచంగా నిలుస్తున్నానని తెలియజేశారు. ఇది సహించక లేనిపోని ఆరోపణలు చేస్తే పోడు రైతులే తిరగబడుతారని తెలియజేశారు. అసెంబ్లీలో 15 సంవత్సరాలు కోనేరు కోనప్పకు మాట్లాడే అవకాశం సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చినా, ఏనాడు స్థానిక సమస్యలు కానీ, రాష్ట్ర సమస్యలు కానీ ప్రస్తావించిన పాపాన పోలేదని అన్నారు అదే తాను సంవత్సరన్నర కాలం లో ప్రతి సమావేశంలో రెండు నుంచి మూడు గంటలు వివిధ అంశాలపై మాట్లాడానని, అలా సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు తాను అసెంబ్లీలో గొంతుకనై పని చేశానని చెప్పారు.ప్రాణహిత ప్రాజెక్టు పై ప్రేమ లేదుతుమ్మడిహెట్టి విషయంలో కోనేరు కోనప్ప మాటలు ప్రతివ్రత పరమాన్నం వండితే తెల్లారే వరకు చల్లారలేదన్న చందంగా తయారైందని దుయ్యబట్టారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తుంగలో కలిపి కాళేశ్వరం కడతా ఉంటే పది సంవత్సరాలు అసెంబ్లీలో కానీ, బయట కానీ మాట్లాడని కోనేరు కోనప్ప ఇవ్వాళ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేసి తీరుతామని తెలిపారు. అసలు కోనేరు కోనప్ప ఏ పార్టీలో ఉన్నాడో, ఏ పార్టీలోకి వెళ్ళాలో తేల్చుకోలేని సందిగ్ధావస్థలో ఉన్నారని, కాంగ్రెస్ కి రాజీనామా అవసరం లేదని, కాంగ్రెస్ కు దూరంగా ఉంటానని, కేసీఆర్ దేవుడని అంటున్నారని, అన్ని పార్టీలు తిరిగి కల్వకుంట్ల కవిత పెట్టే కొత్త పార్టీలో చేరుతానని తన కార్యకర్తలతో చెప్పుకోవడం విచిత్రంగా ఉన్నదని తెలియజేశారు.అవసాన దశకు చేరిన ఈ వృద్ధ జంబుకాన్నీ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు అధికారానికి దూరం చేశారని, ఇంకా అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు. తాను చిత్త శుద్ధితో నియోజకవర్గ అభివృద్ధి కోసం లాభాపేక్ష లేకుండా కృషి చేస్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపినా, నిధులు కేటాయించకపోయినా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారువీటికి సహించలేక అసహనానికి గురవుతూ కోనేరు కోనప్ప మాట్లాడితే కడుపు చించుకుంటే కాలు మీద పడ్డట్టు అవుతుందని, మాట్లాడకపోతే మంచిదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ జడ్పీటీసీ నీరటి సత్యనారాయణ, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, పిర్సింగుల తిరుపతి, కుమార స్వామి, కొండ తిరుపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు

**పద్మశాలి మహిళలు ఆర్థికంగా ఎదిగి మి పిల్లల్ని చదివించాలి**
**మీరు ఉన్నతంగా ఉంటే మి పిల్లలు ఉన్నతంగా ఎదుగుతారు**
**మి కోసం నా స్వంత డబ్బులు రూ. 5 లక్షలతో 50 కుట్టు మిషన్స్ ఇస్తున్నాను**
**మీరు ఆర్థికంగా ఎదిగి.. మి పిల్లల్ని మంచిగ చదివించినప్పుడే సార్థకత**
**సిద్దిపేట నియోజకవర్గం లోని పేద పద్మశాలి మహిళలకు ఉచిత కుట్టు మిషన్స్ పంపిణి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట జిల్లా :**పద్మశాలీలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉండాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిద్దిపేట నియోజకవర్గ పద్మశాలీలకు 5లక్షల విలువ కలిగిన 50 కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలని ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మశాలీలు, చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని తెలిపారు. జాకట్ మగ్గాలు, సిద్దిపేట గొల్లభామ చీరలకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చామని చెప్పారు. నేత కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగి పోయారని తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పద్మశాలి సమాజం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ పద్మశాలి మహిళలు కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక స్వాతంత్రం పొంది పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు..


## అనాధ పిల్లలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు,ఫలించిన సిర్పూర్ (టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్ కృషి

**సోషల్ మీడియా,పలు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా ప్రచు రణ,ప్రసారణ కథనాలు**
**చూసి చలించి అనాధ పిల్లలకు మొదటి విడత లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని**
**మంత్రి సీతక్క కు వివరించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్**




**సిర్పూర్ టౌన్:మే27,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండలప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ జర్నలిస్టు రాజశేఖర్,కబీర్ అహ్మద్ లతో కలిసి సిర్పూర్(టి) వీక్లీ మార్కెట్ కు చెందిన అనాధ పిల్లలు మహిన్ నిదా,నూరి సభ,ముస్తఫా తల్లిదండ్రులను కోల్పోయి శిధిలవస్థలో ఉన్న మట్టి గుడిసె కూలిపోవడంతో ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారని వీరికి ఇంటి స్థలమున్న అధికారుల నిర్లక్ష్యంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని మహిన్ నిదా,నూరి సభ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు సమస్యను ఈనెల 6వ తేదీన సిర్పూర్ (టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ తన సొంత ఖర్చులతో రిపోర్టర్లు రాజశేఖర్,కబీర్ అహ్మద్ లతో కలిసి అనాధ పిల్లలై నా,మాహిన్ నిదా,నూరి సభలను సోమవారం ప్రజా వాణిలో జిల్లా కలెక్టరేట్ తీసుకువెళ్లి వీరి ఇంటి సమస్యను పాలనాధి కారి దృష్టికి తీసుకువెళ్లి వివరించడం ప్రజావాణి ఫిర్యాదుకు స్పందించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో అనాధ పిల్లల ఇందిరమ్మ ఇల్లు మంజూరు సమస్య సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురణ,ప్రసారణ జరిగిన వార్త కథలను చూసి చలించిన మాజీ ఎమ్మెల్సీ ఫరుఖ్ హుస్సేన్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్లడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క అనాధ పిల్లలకుఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో సిర్పూర్ (టి) కు చెందిన అనాధ పిల్లలు మహిన్ నిదా, నూరిసభ,ముస్తఫాలకు ఇందిరమ్మ ఇల్లు కేటా కేటాయిస్తామని హామీ ఇచ్చినందుకు అనాధ పిల్లలు,మండల ప్రజలు, హర్షం వ్యక్తం చేస్తూ! ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వానికి చేరవేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరిస్తు సమాజానికి ఉపయోగపడుతున్న సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సేవలు అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తల్లిదండ్రిని కోల్పోయిన అనాధ పిల్లలకు ఇల్లు లేని నిరుపేదలకు, దివ్యాంగులకు,ఒంటరి మహిళలకు, వితంతువులకు,ట్రాన్స్ జెండ ర్లకు,పరిశుద్ధ కార్మికులకు మొదటి విడతలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రాధాన్యత కల్పించి నిరుపేదల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలని అన్నారు .ఇల్లు లేని నిరు పేదలకు ఇండ్లు మంజూరు చేయించడానికి శాయ శక్తుల పోరాడి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.నిరు పేదలకు అండగా మధ్యతరగతి వారికి తోడుగా, సామాన్య మానవునికి ధైర్యంగా, ఉన్నామని,అన్నారు. ఇలాంటి నిరుపేదలు ఎవరైనా ఉంటే ఎలాంటి సమస్యలైనా ధైర్యంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. వివిధ సమస్యల పరిష్కా రానికి సంప్రదించవలసిన చర వాణి నెంబర్ :79898 32505 పై సంప్రదించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు,రాజశేఖర్, కబీర్ అహ్మద్,డోంగ్రి రవీందర్ పాల్గొన్నారు.

# ఈ కాలంలో ఈ పండు తినండి షుగరు అనేదే రాదు



నేరేడు పండును జామున్ లేదా బ్లాక్ ప్లమ్ అని కూడా అంటారు. ఇది రుచితోపాటు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన పండు. వర్షాకాలంలో లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నేరేడు పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటు ంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచదు. ఇందులో "జాంబోలిన్" అనే సమ్మేళనం ఉంటుంది, ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చడాన్ని నిరోధించడం ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయప డుతుంది .అంటువ్యాధుల నుంచి రక్షిస్తుందినేరేడు పండు, దాని గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక మూత్ర విసర్జన, దప్పిక వంటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. నేరేడు పండులో పీచు పదార్థం మెండుగా ఉండి జీర్ణక్రియను మెరుగు పరచడంతోపాటు మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. కడుపునకు సంబంధించిన సమస్యలను తగ్గించి, పేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. నేరేడు పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అంటువ్యాధులు, జలుబు, దగ్గు వంటి సాధారణ అనారోగ్యాల నుండి రక్షిం చడానికి సహాయపడుతుంది.ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గించడంలో సహా యపడుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది.గుండె ఆరోగ్యానికి మంచిది. అలాగే పొటాషియం అధికంగా ఉంటుంది. రక్త నాళాలను విస్తరించి రక్త ప్రవాహాన్ని సులభతరం చేసి రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు గుండె కండరాలను బలోపేతం చేసి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.నేరేడు పండులో ఆంథోసైనిన్లు, ఫ్లేవనాయిడ్లు,

## 32 డివిజన్ లో బీర్నకుంటలో ఫంక్షన్ హాల్ నిర్మించాలి జ్యోతి కాలనీలో డ్రైనేజ్ సమస్యలు తీర్చాలి



**వరంగల్ జిల్లా: మే.27.** కరీమాబాద్ ఏరియా లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 32వ డివిజన్లో స్థానిక సమస్యల పైన ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగినది. ఈ సర్వేలో ముఖ్యఅతిథిగా రామన్నపేట కరీమాబాద్ ఏరియా కార్యదర్శి సింగారపు బాబు, పాల్గొన్నారు. ఈ సర్వే భాగంలో జ్యోతి కాలనీలో ఉన్నటువంటి సమస్యలను ప్రజల దగ్గరికి వెళ్లి తెలుసుకోవడం జరిగినది. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. మోరి నీళ్లు ఇంట్లోకి వస్తున్నాయి. వీధిలైట్లు లేవు, రోడ్డు లేదు. దోమలు ఎక్కువగా ఉన్నాయి. మున్సిపాలిటీ చెత్త బండి రావట్లేదు. మోరీలు నెలల కొద్ది గడిచిన తీయడం లేదని కాలనీ వాసులు తెలుపుతున్నారు. కావున తక్షణమే అధికారులు స్పందించి ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకుంటు న్నాము. బీర్నగుంటలో డ్రైనేజీ సమస్య వీధిలైట్ల సమస్య కూడా ఎక్కువగా ఉన్నది. అధికారులు తక్షణమే స్పందించి కాలనీవాసుల సమస్యలు తీర్చాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తుంది. బీరన్న కుంటలో ఉన్నటువంటి 1000 గజాల ఖాళీ స్థలంలో ప్రజలు ఫంక్షన్ హాల్ కట్టాలని కోరుకుంటున్నారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరుకుంటున్నాము. ఉర్సు గుట్ట బండ కార్మికులు 50 సంవత్సరాలు నుండి 150 కుటుంబాలు బండ కొట్టుకొని జీవిస్తున్నారు. వాళ్లకు పక్క ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గున్నాల ప్రభాకర్, మూడేడ్ల ఉపేందర్, అప్పాజీ వాణి, బోరగాని రమ్య, గన్నబోయిన వాని, మాదాసు దివ్య, కోరే విజయ, బోరగాని రజిత, అప్పాజీ తేజ, ఎండి మాసుబి ,కాళీ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బంది



**జరాసంగం: మే 27,** :జరసంగం మండలంలోని దక్షణ కాశిగా ప్రఖ్యాతిగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మొదలగు రాష్ట్రాల నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో రావడం వల్ల ట్రాఫక్ సమస్య రావడం తో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఆలయ అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేయాలని భక్తులు కోరుతు న్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం




**కల్వకుర్తి:మే27,** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్య భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ సుభాషిణి పాల్గొని భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బస్టాండ్ లో ఉండే ప్రయాణికుల, అనాథలకు అమావాస్య రోజు భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు వాస శేఖర్,ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరి వీరేష్,ఉపాధ్యక్షులు దొంతు శ్రీనివాసులు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొం డూరు కృష్ణయ్య,గార్లపాటి శ్రీనివాసులు,యువజన విభాగం అధ్యక్షులు సంబు తరుణ్, కోశాధికారి గుండాల రేవంత్,కార్యదర్శి నితిన్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు,డిగాడిగేటర్ అసోసియేషన్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నీటి గుంతలలో మొరం పోసిన మాలి సంఘం గ్రామ యువజన అధ్యక్షులు

**స్వచ్ఛందంగా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని యువతకు పిలుపు -మోర్లె పాండురంగ్**





**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: మే 27,** కొమురం భీం జిల్లా కౌటాల మండలంలోని కన్నెపెల్లి గ్రామ ఎక్స్ రోడ్ వద్ద మురుగు నీరు నిలిచిపోయి గ్రామస్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. చేతి బోరింగ్ సమీపంలో నీరు నిలిచిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా వర్షా కాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ పరిస్థితిని గమనించిన కన్నేపల్లి గ్రామ మాలి సంఘం యువజన అధ్యక్షుడు మోర్లె పాండురంగ్ ప్రజలతో కలిసి సమస్యను పరిష్కరిం చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ట్రాక్టర్ల సహాయంతో మురం తీసుకువచ్చి, మురుగు నీరు నిలిచిన ప్రదేశాల్లో పూరించి రహదారులను సవరించారు. ఈ సందర్భంగా పాండురంగ్ మాట్లాడుతూ సమస్యను చూసి కూర్చోవడం కన్నా, పరిష్కారానికి అడుగు వేయడమే నిజమైన బాధ్యత. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి అని అన్నారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామ యువజన అధ్యక్షుడు ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత కొనసాగించాలని అభిప్రాయపడుతున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు ఎస్సై పసుపులేటి మధు




**గుర్రంపోడు:మే 27,** :నకిలీ విత్తనాలను విక్రయించిన ఫర్టిలైజర్ దుకాణ యజమా నులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు అన్నారు .మంగళవారం ఆయన మండల వ్యవసాయ అధికారి మాధవ రెడ్డితో కలిసి గుర్రంపోడు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని ఫర్టిలైజర్ దుకాణదారులు ప్రభుత్వం ద్వారా నిర్ధారించబడిన ప్రముఖ కంపెనీల పత్తి విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులు ఆరుగాలం కష్టపడి ఎంతో శ్రమించి పత్తి పంటను సాగు చేస్తారని వారు ఫర్టిలైజర్ దుకాణ దారులపై నమ్మకంతో విత్తనాలు కొనుగోలు చేసి ఎక్కువ దిగుబడి వస్తుందని ఆశించి వ్యవసాయం చేస్తారని అలాంటి రైతులను మోసగించే విధంగా నకిలీ విత్తనాలను ఏ దుకాణా దారుడు విక్రయించవద్దని అలా విక్రయించిన విత్తనాలు నకిలీవని తేలినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సైదులు,విక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్ నీకే శభాష్

**ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు ఇరువైపులా ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించిన ఎస్ఐ బాబు, పోలీస్ సిబ్బంది**





**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మే 27,** మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాక పోకలకు ఇబ్బందులు కలిగిస్తూ.. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ, ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను, రోడ్డు పైకి వచ్చిన షాపులను, తొలగించి రోడ్డు క్లియర్ చేయించిన మఠంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది. రెండు గంటలసేపు శ్రమించి రోడ్డుకు ఇరువైపులా దుకాణ షాపులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది. మఠంపల్లి ఎస్సై బాబు మాట్లాడుతూ.. కిరాణా దుకాణం దారులు. ఇతర షాపులు యాజమాన్యం ఇస్తాను సారంగా రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులు వంటివి ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. నిత్యం భారీ వాహన తిరుగుతుంటాయి. ఇలా బోర్డు రోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. రోడ్లపై ఫ్లెక్సీ బోర్డు పెట్టవద్దని. వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రహదారి ఇరువైపుల ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్డుపై ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదిమగిరిజనరైతులను అటవీశాఖ అధికారుల వేధింపుల పరిస్కారానికై

**రిలే నిరాహార దీక్షకు తరలి రండి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయండని పిలుపు పెంచికల్ పేట్ సర్ మేడ్, ప్రభాకర్**






**పెంచికల్ పేట్:మే 27,** : కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆదిమగిరిజన భూ రక్షణ కమిటి, రాజ్ గోండు సేవా సమితి,గోండ్వాన పంచాయతీ రాయ్ సెంటర్ జిల్లా కమిటీలి ల ఆధ్వర్యంలో శాంతి యుత రిలే నిరహారదీక్ష 2025మే 29%ఖు%. గురువారం ఉదయం: 9. గంటల నుండి ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతుంది. డిమాండ్లు: 1) లిఅటవి హక్కుల చట్టం 2006 ను పకడ్బందీగా అమలు చేస్తూ ఆదివాసీ రైతులకు భూములపై పూర్తి హక్కులు ఇవ్వాలి. 2) ఆదివాసీ తెగలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడి భవనాలు రోడ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలి. 3) పోడు భూములలో హరిత హారం మొక్కలు నాటడం మానుకోవాలి. 4) ఆదివాసీలపై నమోదైన పోడు భూముల కేసులు ఎత్తివేయాలి. 5. పొడుభూములు పట్టాలు ఉన్న రైతులకులోన్స్ ఇవ్వాలి.. ఈ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,పెంచికలపేట మండల ఆదిమ గిరిజన 5 తెగల ఆదివాసీ ప్రజలకు పెంచికలపేట రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ మండల సర్ మేడి పోర్తేటి ప్రభాకర్ ఒకప్రకటనలో పేర్కొన్నారు.

## కంగ్టిలో విత్తన ఎరువుల దుకాణాల తనిఖీ

**ఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నూతన్ కుమార్**





**సంగారెడ్డి,మే 27,కంగ్టి** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని ఎరువుల,విత్తనాల దుకాణాలను ఏడిఏ కె నూతన కుమార్, మంగళవారం తనిఖీలు నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా దుకాణం యజమాని దగ్గర్నుంచి కొనుగోలు రసీదును తప్పకుండా తీసుకోవాలని రైతులకు సూచిం చారు. ఈసారి వర్షాకాలంలో రుతుపవనాలు ముందుగానే ఆగమనం కావడం సంతోష దాయకం అన్నారు. రైతులు వర్షము 60 మిల్లీలీటర్లు పడ్డ తర్వాతనే విత్తనాలను విత్తుకో వాలని అన్నారు. విత్తన దుకాణంలో అన్ని రకాల పత్తి విత్తనాలు అన్ని రకాల కంపెనీలు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. విత్తనాల యొక్క ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు,సోర్స్ ఆఫ్ సప్లై సర్టిఫికెట్లు ఇన్వైసీలను, ఎక్కడినుంచి వచ్చినవో ఆ యొక్క కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు డిస్ట్రిబ్యూటర్ సర్టిఫికెట్లు అన్ని రకాల సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ నకిలీ విత్త నాలు, లూజుగా దొరికే విత్తనాలు ఇప్పటివరకు ఎక్కడ దొరకలేదు దొరకలేదని అన్నారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ రసీదులు తప్పనిసరిగా తీసుకొని పంట కాలము అయిపో యేంతవరకు భద్రపరుచుకోవాలని అన్నారు. విత్తనాలను, ఎరువులను అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. దుకాణ యజమానులు ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని అన్నారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మినచో వారిపై కఠిన చర్యలు తీసుకొనడమే కాకుండా లైసెన్సులను క్యాన్సల్ చేయటానికి పై అధికారులకు సమాచారాన్ని అందిస్తామని అన్నారు. మండలంలోని తడ్కల్, కంగ్టి లోని పలు దుకాణాలను తనిఖీ నిర్వహించారు. డీలర్లు ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువులు రైతులకు ఇవ్వాలని, రైతులు ఎరువులు తీసుకునే సమయంలో ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకొని ఎరువులు తీసుకోని వెళ్లాలని అన్నారు. దుకాణదారులు ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలు రిజిస్టర్లో నమోదు చేయడం, ఈపాస్ మెషిన్లో నమోదు చేయడం స్టాక్ బోర్డు రాయడం తప్పనిసరి అని అన్నారు. అధిక ధరలకు అమ్మిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. రసీదులు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని దుకాణ యజమానులకు తెలిపారు. ఏ డిఏపీ అయినా గాని ఒకటే విధంగా పనిచేస్తుంది. రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న స్పిక్ డిఏపి ని కాకుండా అన్ని రకాల డిఎపి ఒకటే విధంగా పనిచేసి మొక్క ఎదుగు దలకు పని చేస్తుందని అన్నారు. ఇది రైతు సోదరులు గమనించి అందుబాటులో ఉన్న డిఏపి ని మాత్రమే వాడుకోవాలని అన్నారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగు మం దులను రైతులకు అందించాలని సూచించారు. ఎవరైనా నాసి రకం విత్తనాలు, ఎరువులు పురుగు మందులను అమ్మిన, తెచ్చి న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాని అన్నారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు,రైతు సోదరులు, పాల్గొన్నారు.


## కోనాపురం గ్రామంలో పాడి పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాలు పంపిణీ

**-ఉచిత ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**



**చెన్నారావుపేట: 27 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో మంగళవారం పాడి పశువులకు ఉచిత ంగా ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ హాజరై టీకాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ:ముద్ద చర్మ వ్యాధి(లంపీ స్కిన్ డిసీస్) నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని మే 27 నుండి జూన్ 26 వరకు పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉప్పరపల్లి పశువైద్యాధికారి డాక్టర్ రాధిక మాట్లాడుతూ:ముద్ద చర్మ వ్యాధి ఎక్కువ శాతం ఆవులకు, ఎద్దులకు, దూడలకు సోకే అవకాశం ఉంటుందని, వ్యాధి సోకిన పశువులో తీవ్రమైన జ్వరం, కండ్లు, ముక్కు నుంచి ఎక్కువగా సొల్లు కారడం, చర్మంపై దద్దుర్లు రావడం, పాడి పశువులైతే పాల ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వంటి ప్రధాన లక్షణాలు కనిపిస్తాయని, వ్యాధి ఒక పశువు నుంచి మరో పశువుకు సులువుగా జోరిగలు, దోమలు, గోమార్లు, పిడుదుల ద్వారా సోకుతుందని తెలిపారు. ముద్ద చర్మ వ్యాధి లక్షణాలు ఉన్న పశువును ఇతర పశువుల నుండి దూరంగా కట్టేయాలని అలాగే వెంటనే పశు వైద్యాధికారులతో టీకాలు వేయించాలని పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ రాధిక, గోపాలమిత్ర ప్రసాద్, పాడి రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి రైతు మృతి



**చెన్నారావుపేట: 27 మే** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన రైతు వ్యవసాయం బావిలో పడి మృతి చెందాడు. స్థానికుల సమాచారం ప్రకారం కల్ నాయక్ తండ గ్రామానికి చెందిన గూగులోతు బద్రు తన వ్యవసాయ బావిని జెసిబి సహాయంతో పుటిక తీసి, చదును చేయించడానికి వెళ్లారు. అప్పటికే జెసిబి మరొక రైతు వ్యవసాయ బావి వద్ద పనిచేస్తుంది. ఈ క్రమంలో బద్రు తన వ్యవసాయ బావి వద్ద కూర్చొని ఉండగా అకస్మాత్తుగా బావిలో పడ్డాడు. ఇతర రైతు తన భూమిలో ట్రాక్టర్ సహాయంతో దున్నిస్తూ ఉండగా ఒక్కసారిగా పక్కనే ఉన్న రైతు కనిపించకపోవడంతో కంగారు పడ్డారు. వెంటనే రైతులు భావి వద్దకు వచ్చి చూడగా బావిలో మృతుడి చెప్పులు కనిపించడంతో బావిలోనే పడ్డట్లు అనుమానించారు. బావి మోటర్ తో సహా మరో మోటార్ సహాయంతో నీటిని తోడగా బావిలో మృతదేహం కనబడింది. మృతుడు బద్రుకి పక్షవాతం రావడం వల్లే వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఘటనపై చెన్నారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది : సుదీర్ రెడ్డి ఎల్బీనగర్ మే 27 ఆర్టీఐ నిఘా న్యూస్




**ఎల్బీనగర్ మే 27** :బాధితురాలు రాధకు 1,50,000 రూపా యల ఎల్.ఓ.సీ. నీ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి అంద చేశారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని సాయినగర్ కు చెందిన రాధ కిడ్నీలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000 ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం. సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లి అమ్మవారికి చల్లదనం చేసిన జెడ్పి చైర్ పర్సన్ చిన్న శ్రీను కుటుంబ సభ్యులు



**విజయనగరం జిల్లా,ధర్మపురి,మే 27**
27 మే నెల 2025, మంగళవారం, నగర పాలక సంస్థ, విజయ నగరం లోని తన స్వగ్రామమైన ధర్మపురి నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవా రినిఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షు లు, భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) మజ్జి పుష్పాంజలి , అల్లుడు ప్రదీప్ నాయుడు,కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ), పాల్గొని అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రములు పసుపు కుంకుమలు అమ్మవారికి సమర్పించారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి అని కోరుకున్నామన్నారు. ధర్మపురి ఆలయం అభివృద్ధి జరుగుతుందని, అవసరమైన పక్షంలో ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

## ఆర్మీ జవాన్ను సన్మానించిన తాడిపత్రి జర్నలిస్టులు



**తాడిపత్రి : 27:** తాడిపత్రి మండలం పులిపొద్దు టూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రమాకాంత్ రెడ్డి ని తాడిపత్రి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాల్గొని భరతమాతకు సేవలందించి. ఇటీవల స్వగ్రామానికి రావడం జరిగింది.దేశం గర్వపడేలా చేపట్టిన ఆపరేషన్ సింధు లో తాడిపత్రి ప్రాంతానికి చెందిన పులి పొద్దుటూరు గ్రామనివాసి రమాకాంత్ రెడ్డి పాలుపంచు కోవడం ఈ ప్రాంతానికి గర్వకారణంగా భావిస్తూ పలువురు రమాకాంత్ రెడ్డిని అభినందించారు.రమాకాంత్ రెడ్డి గత 24 సంవత్స రాలుగా ఆర్మీ జవానుగా సేవలందిస్తూ ఆర్మీలో కొనసాగుతున్నారు ఆయన సేవలు గుర్తిస్తూ ఆయనను మంగళవారం పులి ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో తాడిపత్రి జర్నలిస్టులు శాలువాతోసన్మానించి జ్ఞాపిక ను అందజేశారు ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటరామిరెడ్డి కన్న వినోద్, పుల్లయ్య ఆది కార్తీక్ నరేంద్ర పరశురామ్ మధు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే.. ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!



ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.జీర్ణ సమస్యలకు..బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.షుగర్ తగ్గేందుకు..జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్దకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.రోగ నిరోధక శక్తికి..బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. బొప్పాయి ఆకుల పేస్ట్‌ను జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు. దీంతో చుండ్రు, దురద, జుట్టు రాలడం తగ్గిపోతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బొప్పాయి ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు, పావు టీస్పూన్ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అలర్జీలు వచ్చి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలర్జీలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను సేవించకూడదు.

## మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా? కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది..ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు లోతైన శ్వాస తీసుకోవాలి కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.చల్లటి నీరు తాగాలికోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.మౌనంగా ఉండాలి కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.అక్కడి నుంచి వెళ్లిపోవాలి మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.మొబైల్ చూడండి మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది. ఇష్టమైన సంగీతాన్ని వినాలి కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది

## తెనాలి లో దళిత యువకుల పై దాడి పోలీసులను సస్పెండ్ చేయాలి:
## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్

**అనంతపురం : 27:** రాష్ట్రంలో దళిత యువకులపై మహిళలపై దాడులు విపరీతంగా పెరిగిపోయినాయి బలహీన వర్గాలపై పోలీసులు బహిరంగంగా శిక్షలు వేస్తున్నారు. రాష్ట్రంలో గుంటూరు జిల్లా తెనాలి పట్నంలో పోలీసు కానిస్టేబుల్ మీద చేయి చేసుకున్నాడని దళిత యువకులను నడిరోడ్డుపై అందరూ విపరీతంగా కొట్టడం శిక్షలు వేయడం. ప్రజాస్వామ్యంలో ఇది తగుదు. దళిత మైనార్టీ యువకులు తప్పు చేసి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ పోలీసులే చట్టాన్ని చేతులకు తీసుకొని విచచినారహితంగా కొట్టడం జరిగింది. ఇలాంటివి పునరావతం కాకుండా ప్రభుత్వము చర్యలు



తీసుకోవాలని. యువకులపై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, ఆర్ ఈ ఎఫ్ డాక్టర్ రామచంద్ర, ఉజ్వల్, బంగి ఓబులపతి, అప్ప సత్య సాయి జిల్లా అధ్యక్షులు, పోల వీరాంజనేయులు ఏరుకుల యువ సైన్యం.ముత్యాలమ్మ ఎరుకుల హక్కుల పోరాట సంఘం మహిళా అధ్యక్షురాలు. రామచంద్ర కదరకుంట. బళ్లారి ఎర్రస్వామి, మీనుగ రామాంజనేయులు , ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటాపురం ఉడుమల రాము, మురళి, ఓబులేసు, సత్తన్న, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## SC,ST ఉపాధ్యాయూల ప్రమోసన్ల పై కక్షిసాధిపు చర్యలు ఆపండి
## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్

**అనంతపురం : 27:**అనంతపురం జిల్లా విద్యాశాఖలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ల లో ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం జరిగిందని జీవో నెంబర్ 2 ప్రకారం రోల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయంగా ప్రధానోపాధ్యాయులపదోన్నతులు నిర్వహించాలని చూస్తున్నారని. 360 మంది స్కూల్ అసిస్టెంట్లను వెరిఫికేషన్ కోసం పిలిచిన విద్యాశాఖ ఎస్సీ, ఎస్టీల గురించి ఎలాంటి ప్రస్తావన చేయక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.2023లో హెడ్మాస్టర్లు ఎంఈఓ టూలు గా కన్వర్షన్ కావడం జరిగినది. ఆ వెంటనే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను ఫిలప్ చేయడం కూడా జరిగినది.కానీ ప్రస్తుతం జరుగుతున్న 120 పోస్టుల పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు అరే



కోసి పూర్తి అయిందని విద్యాశాఖ వర్గాలు నిర్లక్ష్యంగా సమాధాన ము ఇవ్వడం జరుగుతున్నది కాబట్టి కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ పక్షాన నిలబడే ప్రభుత్వం అయినందున వెంటనే ఈ అంశం పైన దృష్టి సారించి ఎంఈఓ 2 పోస్టు వేరే కేటగిరీకి చెందినది అయినందువలన వాటిని కౌంట్ చేయకుండా 120 ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో రూరల్ రిజర్వేషన్ ప్రకారం రావలసిన 25 పోస్టులను ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరుగుతున్నదన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు యన్ ఎల్లన్న రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర, రిజర్వేషన్ పరిరక్షణ సమితి జీవీ ఉజ్వల్ ఎస్సీ ఎస్టీ ఫోరం రామాంజనేయులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నరేష్ పాల్గొన్నారు.

## యోగా సాధన ద్వారా ఆరోగ్యం

### కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు

**కర్నూలు :** యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్




ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రెనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటు వంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడాప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు,డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరిలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దాం..!

**పోరాటాలతో పుట్టిందే.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**
**-జగనన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం..**
**-ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగడదాం..**
**-అధికారపార్టీ అవినీతి, అక్రమాలను అడ్డుకుందాం**
**-తిరుపతి రూరల్ మండల పార్టీ నేతల సమీక్షలో నేతల సూచన**





**తిరుపతి :** చంద్రగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడిం చారు. తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎంపికైన నూతన కార్యవర్గంతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే పోరాట పటిమతో పుట్టిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని, జగనన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లో ఎండగట్టడానికి నిరంతరం కష్ట పడి పనిచేయాలని అన్నారు.ప్రతిపక్షంలో వున్నపుడు పోరాటం తప్ప వేరే మార్గం లేదన్నారు. అధికార పార్టీ నేతలు గ్రామ స్థాయిలో చేస్తున్న అవినీతి, అరాచకాలు, అవినీతి, అక్రమాలను ప్రజల ముందు పెట్టడానికి మీడియా, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలన్నారు. తిరుపతి రూరల్ మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి మునీశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎవ్వరికి ఏలాంటి కష్టం వచ్చినా అందరూ ఒకటై అండగా నిలబడతామని చెప్పారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమైతే మండల స్థాయిలో పార్టీ జోరుగా పుంజుకుంటుందన్నారు. కేంద్రపార్టీ కార్యాలయం నుంచి ఏ కార్యక్రమం చేయాలన్నా ఒక్కొక్క పంచాయతీ నుంచి ఐదుగురు నాయకులు హాజరైతే వందల మంది రోడ్డు పైకి వచ్చినట్టవుతుందని, పార్టీ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఎన్ని పనులు వున్నప్పటికీ ఒక గంట సమయం కేటాయించి తప్పక హాజరు కావాలని సూచించారు.అంతకు ముందు రాష్ట్ర పార్టీ నాయకులు చిలమంద మునిక్రిష్ణ,తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, చెంచుమోహన్ యాదవ్,దామినేటి కేశవులు మాట్లాడుతూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా వున్నారని, వారిని నడిపించే నాయకత్వం బలోపేతం చేయడానికే ఈ కమిటీలు వేయడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజక వర్గం పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవులకు వన్నెతెచ్చేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం తీసుకునే ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలను అవగతం చేసుకుని ప్రతి పల్లెలో చర్చకు తీసుకు రావాలన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది గడిచిన సందర్బంగా ప్రతి పల్లెలో నిరసన కార్యక్రమాలు చేసి, ప్రజలను ఏ విధంగా ఈ ప్రభుత్వం వంచించిందో అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇది నీరు కాదు అమృతం.. రోజూ ఖాళీ కడుపుతో గ్లాసుడు తాగారంటే ఆ సమస్యలన్నీ పరార్!

జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. సాధారణంగా జీలకర్ర మసాలా కోసం ఉపయోగిస్తుంటాం. కానీ దీనిని మసాలా దినుసుగా మాత్రమే కాకుండా పలు ఆరోగ్య సమస్యలకు ఇంటి నివారణగా చిట్కాగా కూడా ఉపయోగిస్తారు. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది..జీలకర్ర నీటికి అద్భుతమైన ఔషధ శక్తి ఉంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. సాధారణంగా జీలకర్ర మసాలా కోసం ఉపయోగిస్తుంటాం. కానీ దీనిని మసాలా దినుసుగా మాత్రమే కాకుండా పలు ఆరోగ్య సమస్యలకు ఇంటి నివారణగా చిట్కాగా కూడా ఉపయోగిస్తారు. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.ఇందులో విటమిన్–ఎ, విటమిన్–సి, రాగి, మాంగనీస్, యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నందున ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగితే, అది శరీరాన్ని అనేక సమస్యల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. ఊబకాయం సమస్య నుంచి బయటపడటానికి ఇంటి నివారణల ఇట్కాగా జీలకర్ర నీరు ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగాలి. ఇందులోని జీలకర్ర లక్షణాలు కేలరీలను వేగంగా బర్న్ చేయడంలో సహాయపడతాయి.జీర్ణ సమస్యలు ఉన్నవారు ప్రధానంగా జీలకర్ర నీటిని తీసుకోవాలి. ఎందుకంటే ఇది కడుపులో గ్యాస్, తిమ్మిర్లు, మలబద్ధకం సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరం నుండి హానికరమైన అంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జీలకర్ర నీటిలో మొటిమల సమస్యలను తగ్గించడంలో సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ



లక్షణాలు ఉన్నాయి.జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది.

# క్రికెట్‌లో సంచలనం.. 2 పరుగులకే 10 వికెట్లు!

: ప్రపంచ క్రికెట్‌లో మరో సంచలనం. అలాఅనీ బ్యాటర్లు సెంచరీలతో రికార్డుల మోత మోగించలేదు. కానీ, ఒక టీమ్ స్వల్ప స్కోర్‌కే ఆలౌట్ అయిన జట్టుగా చెత్త రికార్డు మూటగట్టుకుంది. భారీ ఛేదనలో ప్రత్యర్థి బౌలర్ల దెబ్బకు కేవలం 2 పరుగులకే 10 వికెట్లు కోల్పోయింది ఒక జట్టు. ఈ రెండు పరుగుల్లో ఒకటి వైడ్ రూపంలో వచ్చిందే. అంటే.. సదరు టీమ్ ఒకే ఒక రన్ చేసి ఆలౌటయ్యింది. దాంతో, ఇదేంటీ? అని అభిమానులు నోరెళ్లబెడుతున్నారు. అసలు అదేలా సాధ్యం అనుకుంటున్నారా.. అయితే.. యూకే క్లబ్ క్రికెట్‌లో జరిగిన ఈ మ్యాచ్ సంగతులు మీరు తెలుసుకోవాల్సిందే.ఈ టీ20 యుగంలో బ్యాటర్లు విధ్వంసక బ్యాటింగ్‌తో అలరిస్తుంటే.. యూకే క్లబ్ క్రికెట్ జట్టు రిచ్‌మండ్స్ ఫోర్త్ ఎక్స్ఐ క్రికెటర్లు మాత్రం



ఘోరంగా విఫలమయ్యారు. దాంతో, మిడిల్‌సెక్స్ లీగ్‌లో భాగంగా మే 24న నార్త్ లండన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 2 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి నిర్దేశించిన 427 పరుగుల ఛేదనలో రిచ్‌మండ్స్ ఇన్నింగ్స్ పేకమేడను తలపించింది.

# సింధు అలవోకగా.. రెండో రౌండ్‌లో ప్రణయ్..!

ప్రతిష్ఠాత్మక సింగపూర్ ఓపెనర్ సూపర్ 750లో భారత బ్యాడ్మింటన్ స్టార్లు ముందంజ వేశారు. పీవీ సింధు , హెచ్ఎస్ ప్రణయ్‌లు రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల విభాగంలో దుమ్మురేపిన సింధు అరగంటలోనే కెనడా షట్లర్‌ను చిత్తు చేసింది. తనకంటే మెరుగైన ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన రస్మస్ జెమ్కేపై ప్రణయ్ అద్భుతంగా పోరాడి విజయం సాధించాడు. అయితే.. మాళవికా బన్సోద్ , అన్మోల్ ఖార్బ్, ప్రియాన్ష్ రజావత్, కిరణ్



జార్జ్‌లు పేలవ ఆటతో తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన పీవీ సింధు ఈసారి అదరగొట్టింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో కెనాడాకు చెందిన వెన్ యూ ఝూంగ్‌పై తెలుగు తేజం అలవోకగా గెలుపొందింది. అర గంటలోనే ప్రత్యర్థిని 21–14, 21–9తో మట్టికరిపించింది సింధు. రెండో రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన చెన్ యూ ఫెయా(చైనా)తో భారత షట్లర్ తలపడనుంది. గత సీజన్ నుంచి ఒక్క టైటిల్ గెలుపొందని సింధు.. సింగపూర్ ఓపెన్‌లో విజేతగా నిలవాలనే కసితో ఉంది.

# తొలి స్వర్ణం భారత్‌కే.. కాంస్యంతో మెరిసిన రేస్ వాకర్..!

అసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ బోణీ కొట్టింది. దక్షిణా కొరియాలోని గుమీ వేదికగా జరుగుతున్నఈ టోర్నమెంట్ తొలి రోజే అథ్లెటిక్స్‌లో గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకంతో మెరిశాడు. పురుషుల 10 వేల పరుగులో అగ్రస్థానంలో నిలిచిన గుల్వీర్ పసిడితో దేశం గర్వపడేలా చేశాడు. దాంతో, ఈ పోటీల్లో తొలి గోల్డ్ మెడల్ సాధించిన దేశంగా భారత్ నిలవగా.. స్వర్ణం గెలుపొందిన మూడో భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడీ అథ్లెట్.మూడో భారతీయుడిగా మంగళవారం ఆసియా ఛాంపియన్‌షిప్స్ ఆరంభం కాగా.. రేస్ వాకర్



సెర్విన్ సెబాస్టియన్ తొలి పతకం అందించాడు. గంట 21 నిమిషాల 13.60 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని చేరకున్న సెర్విన్ కంచు మోత మోగించాడు. అనంతరం జరిగిన 10 వేల మారథాన్‌లో గుల్వీర్ సింగ్ అలుపెరగకుండా పరుగెత్తి గోల్డ్ మెడల్ కొల్లగొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో జాతీయ రికార్డు బద్ధలు కొట్టిన ఈ రన్నర్.. ఉత్కంఠ రేపిన ఫైనల్లో ప్రత్యర్థులకు షాకిచ్చాడు.ఇక 29 కిలోమీటర్ల రేస్ వాక్‌లో భారత అథ్లెట్ సెర్విన్ సెబాస్టియన్ కాంస్యంతో గర్జించాడు. నాలుగో స్థానంలో నిలిచిన సవాన్ బర్వాల్ కొద్దిలో పతకం చేజార్చుకున్నాడు. అయితే.. మహిళా అథ్లెట్లు మాత్రం విఫలమయ్యారు. ఆసియా క్రీడల్లో పసిడి పతకం గెలుపొందిన జావెలిన్ త్రోయర్ అన్ను రాణి నాలుగో స్థానంతో నిరాశపరిచింది.

# లక్నోతో నేడు ఆర్‌సీబీ మ్యాచ్.. మరో రెండు రికార్డులకు అడుగుదూరంలో విరాట్ కోహ్లి..!

సీజన్‌లో మంగళవారం ఆర్‌సీబీ–లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనున్నది. ఇప్పటికే ఐపీఎల్ ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించిన లక్నో.. ఈ సీజన్‌ను విజయంతో ముగించాలని భావిస్తున్నది. అదే సమయంలో లక్నోపై గెలిచి పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలువాలని ఆర్‌సీబీ కృతనిశ్చయంతో ఉన్నది. ప్రస్తుతం ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో 17 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నది. ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్‌లో సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లిని పలు రికార్డులకు చేరువయ్యాడు. లక్నోపై 24 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 9వేల పరుగులు చేసిన ఆటగాడిగా నిలువనున్నాడు. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఆర్‌సీబీ తరఫున విరాట్ ఆడుతున్న విషయం తెలిసిందే. 270 ఇన్నింగ్స్‌లో కోహ్లి 8,976 పరుగులు చేశాడు.14 ఛాంపియన్స్ లీగ్ టీ20ల్లో 424 పరుగులు చేయగా.. ఐపీఎల్‌లో 256 ఇన్నింగ్స్‌ల్లో 8,552 పరుగులు చేశాడు. అలాగే, ఐపీఎల్‌లో అత్యధిక అర్ధ సెంచరీలు



చేసిన ఆటగాళ్ల జాబితాలో డేవిడ్ వార్నర్, విరాట్ కోహ్లి ముందున్నారు. ఇద్దరు ఇప్పటి వరకు 62 సార్లు ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీలు చేశారు. లక్నోతో మ్యాచ్‌లో విరాట్ హాఫ్ సెంచరీ చేస్తే.. వార్నర్‌ను అధిగమించి.. ఐపీఎల్‌లో ఎక్కువ హాఫ్ సెంచరీలు చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పనున్నాడు. ఈ జాబితాలో 46 అర్ధ సెంచరీలతో రోహిత్ శర్మ మూడోస్థానంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా.. ఈ ఐపీఎల్ సీజన్‌లో విరాట్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 548 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కోహ్లి ఏడు హాఫ్ సెంచరీలు చేశాడు.అయితే, విరాట్ ఒక సీజన్‌లో ఎక్కువగా హాఫ్ సెంచరీలు చేయడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2016లో 11 హాఫ్ సెంచరీలు, 2023 సీజన్‌లో ఎనిమిది సెంచరీలు చేశాడు. ఇదిలా ఉండగా.. ఆర్‌సీబీ లక్నోతో మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరుకుంటుంది. ఈ మ్యాచ్‌లోనూ విరాట్ రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆర్‌సీబీ ప్రస్తుతం 17 పాయింట్లతో మూడోస్థానంలో ఉండగా.. లక్నోపై విజయం సాధిస్తే రెండోస్థానానికి చేరుకుంటుంది. 2016 తర్వాత తొలిసారిగా టాప్–2లో నిలుస్తుంది. ఓడిపోతే మాత్రం గుజరాత్ రెండోస్థానంలో నిలువనున్నది. ఇక ఆర్‌సీబీ ఇప్పటి వరకు 13 మ్యాచులు ఆడగా.. ఎనిమిది మ్యాచుల్లో విజయం సాధించి.. నాలుగు మ్యాచుల్లో ఓడిపోయింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.

# సాత్విక్–చిరాగ్ జోడీ రీఎంట్రీ

## నేటి నుంచే సింగపూర్ ఓపెన్

**సింగపూర్** : మూడు నెలల స్వల్ప విరామం తర్వాత భారత డబుల్స్ బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి ఆటకు పునరాగమనం చేయనున్నారు. మంగళవారం నుంచి మొదలుకాబోయే బీడబ్ల్యూఎఫ్ సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో ఈ ప్రపంచ మాజీ నెంబర్ వన్ జోడీ బరిలోకి దిగనున్నారు. ఈ ఏడాది మార్చిలో ఆల్ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్ ఆడిన సాత్విక్–చిరాగ్ జంట.. ఆ తర్వాత పలు కారణాలతో కీలక టోర్నీలకు దూరంగా ఉంది. తొలి రౌండ్‌లో ఈ భారత జోడీ.. మలేషియా ద్వయం చూంగ్ హెూన్–మహ్మద్ హైకల్‌తో తలపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, ప్రియాన్ను రజావత్, కిరణ్ జార్జి పోటీలో ఉన్నారు.ఇక మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు భారత బృందాన్ని నడిపించనుంది. సింధుతో పాటు



అన్మోల్ ఖర్బ్, మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ అదృష్టాన్ని పరీక్షించనుకోనున్నారు. సింగిల్స్ విభాగాల్లో భారత షట్లర్లు గత కొన్నాళ్లుగా ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడుతుండగా సింగపూర్ ఓపెన్‌లో వాళ్లకు కఠిన సవాల్ ఎదురుకానుంది. గత వారం మలేషియా మాస్టర్స్‌లో ఫైనల్ చేరిన కిడాంబి శ్రీకాంత్.. ఈ టోర్నీకి దూరంగా ఉన్నాడు. మహిళల డబుల్స్‌లో భారత స్టార్ పెయిర్ త్రిసా జాలీ–గాయత్రి గోపీచంద్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో–ధ్రువ్ కపిల బరిలో ఉన్నారు.

# కొనుగోలుదారులకు భారీ రిలీఫ్ ఇచ్చిన పసిడి ధర

## హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే

పుత్తడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. మంగళవారం ధరలు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.800 తగ్గి పది గ్రాములకు రూ.98,500 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ సైతం ధ్రువీకరించింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.800 తగ్గడంతో తులానికి రూ.98వేలు పలుకుతు ందని పేర్కొంది. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే పడిపోయాయి. రూ.1,370 తగ్గి.. కిలోకు రూ.99వేలు పలుకుతున్నది. వెండి సోమవారం కిలోకు రూ.లక్షపైగానే ట్రేడ్ అయ్యింది. యుఎస్, బ్రస్సెల్స్ మధ్య వాణిజ్య చర్చలు ధరలపై ప్రభావం చూపాయి. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 45.03 తగ్గి ఔన్సుకు 3,296.92 చేరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను వేగవంతం చేయాలని బ్రస్సెల్స్ ఒత్తిడి చేస్తుండడంతో విలువైన లోహానికి డిమాండ్ స్వల్పంగా తగ్గిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ



రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలు, ద్రవ్యోల్బణం ఆందోళనల మధ్య పెట్టుబడిదారులు యూఎస్ డ్యూరబుల్ గుడ్స్ ఆర్డర్ అండ్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ డేటాపై దృష్టి సారించారని.. డేటాలోని గణాంకాలు ఆర్థిక దృక్పథం గురించి మరింత సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైద రాబాద్ నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.8 9,950 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.98,130 పలుకు తున్నది. కిలో వెండి రూ.1.11లక్షలుగా ఉన్నది. ఇక ప్లాటినం తులంధరరూ.29,930 వద్ద కొనసాగుతున్నది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 625 పాయింట్లు డౌన్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ఫలితాలతో పాటు కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,038.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి కోలుకోగా.. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అమ్మకాల ఒత్తిడితో ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. ఇంట్రాడేలో 82,410.52 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. కనిష్టంగా 81,121.70 పాయింట్లకు తగ్గింది. చివరకు 624.82 పాయింట్లు పతనమై.. 81,551.63



వద్ద కొనసాగుతున్నది.నిఫ్టీ 174.95 పాయింట్లు పతనమై.. 24,826.20 వద్ద స్థిరపడింది. దాదాపు 1893 షేర్లు లాభపడగా.. 1898 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే, భారత్ ఎలక్ట్రిక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, ఎస్‌బీఐ లైఫ్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, జేఎస్‌డబ్ల్యూ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్, ఎన్‌టీపీసీ, ఎంఅండ్ఎం, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎక్స్‌టర్నల్, విప్రో తదితర షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా.. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.9 శాతం పతనమైంది. ఆటో, నిఫ్టీ ఐటీ 0.7 శాతం మేరకు పతనమయ్యాయి. ఆయిల్–గ్యాస్ సూచీలు 0.6 శాతం పడిపోగా.. మెటల్ 0.5 శాతం తగ్గగా.. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ 0.25శాతం పెరిగాయి

# ఏఐ ఎఫెక్ట్‌తో ఐబీఎమ్‌లో భారీగా ఉద్యోగాల కోత.. 8 వేల మందిపై వేటు.

ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను (%జుఎజూశ్రీశీఎవవం%) తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద ఝఎశీటటం%) తొలగించేందుకు సిద్ధమైంది. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేయబోతున్నట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురయ్యే వారిలో ఎక్కువ భాగం హెచ్ఆర్ విభాగం నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ



వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.ఐబీఎమ్ సీఈవో అరవింద్ కృష్ణ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాధనాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలిపారు. సంస్థలో కొన్ని పనులను ఆటోమేట్ చేయడం వల్ల ఇతర విభాగాల్లో పెట్టుబడులు పెట్టడానికి వనరులు సమకూరుతున్నాయని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్‌ను కొన్ని ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ఫ్లోలపై ఉపయోగించడం వల్ల కార్యకలాపాల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య పెరిగిందన్నారు. ఇతర విభాగాల్లో ఉద్యోగులను రిక్రూట్ చేసుకు నేందుకు హెచ్ఆర్‌లోని ప్రస్తుత ఏఐ వ్యవస్థలు అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు.ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

# ఏఐ ఎఫెక్ట్‌తో ఐబీఎమ్‌లో భారీగా ఉద్యోగాల కోత.. 8 వేల మందిపై వేటు..

ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను (%జుఎజూశ్రీశీఎవవం%) తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి.తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేయబోతున్నట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురయ్యే వారిలో ఎక్కువ భాగం హెచ్ఆర్ విభాగం నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ (%ూ×%) వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.ఐబీఎమ్ సీఈవో అరవింద్ కృష్ణ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాధనాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు




తెలిపారు. సంస్థలో కొన్ని పనులను ఆటోమేట్ చేయడం వల్ల ఇతర విభాగాల్లో పెట్టుబడులు పెట్టడానికి వనరులు సమకూరుతున్నాయని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్‌ను కొన్ని ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ఫ్లోలపై ఉపయోగించడం వల్ల కార్యకలాపాల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య పెరిగిందన్నారు. ఇతర విభాగాల్లో ఉద్యోగులను రిక్రూట్ చేసుకునేందుకు హెచ్ఆర్‌లోని ప్రస్తుత ఏఐ వ్యవస్థలు అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు.ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

బుధవారం, మే 28, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
12

# పుష్పలో షెకావత్ రోల్ భైరవం హీరోదా.. అలా ఎలా మిస్ అయ్యాడు

లెక్కల మాస్టారు సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పాన్ ఇండియా చిత్రం పుష్ప. అల్లు అర్జున్, రష్మిక ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందింది. రెండు భాగాలు కూడా మంచి విజయాలు సాధించాయి. అయితే ఇందులో నటించిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభించింది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర ఎంత హైలెట్ అయిందో పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర కూడా అంతే క్రేజ్ దక్కించుకుంది. 'పుష్ప' క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చిన షెకావత్ 'పార్టీ లేదా పుష్పా' అంటూ ఒక్క డైలాగ్‌తో అశేష ప్రేక్షకాదరణ దక్కించుకున్నాడు. ఇక పుష్ప2లో షెకావత్ పాత్రని గట్టిగానే డిసైడ్ చేశాడు సుకుమార్. తనను అవమానించి బట్టలూడదీసాడని పుష్పపై ప్రతీకారంతో అనేక చేష్టలు చేశాడు. ఎర్రచందనం దుంగలు పట్టుకునే సీన్, షెకావత్‌కి పుష్ప సారీ చెప్పే సీన్, ఆ వెంటనే పుష్ప తిరిగొచ్చి కారుతో ఢీకొట్టి స్విమ్మింగ్‌పూల్‌లో మూత్రం పోసే సీన్, చివరికి పుష్ప చేతిలో ఓడిపోయి తనని తానే ఆత్మాహుతి చేసుకునే సీన్ ఇలా ప్రతీది కూడా ఆడియన్స్‌ని ఎంతగానో అలరించాయి. అయితే



భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ యాక్టర్ ఫహాద్ ఫాజిల్ నటించాడు. పాత్రలో పూర్తిగా ఒదిగిపోయి అలరించాడు. అయితే అసలు ఆ పాత్ర నారా రోహిత్ చేయాల్సిందట. 'భైరవం' ప్రమోషన్లతో బిజీగా ఉన్నా నారా రోహిత్ తాజాగా ఈ విషయాన్ని రివీల్ చేశారు. ' కరోనా టైమ్‌లో నేను మీసాలతో ఉన్న ఓ ఫోటోని నాకు పంపించిన నిర్మాత ఆ ఆ రోల్ గురించి చెప్పారు. అది నాకు కూడా నచ్చడంతో ఓకే అని చెప్పా. అయితే 'పుష్ప'ని పాన్ ఇండియా లెవల్‌లో తీస్తుండటంతో అన్ని భాషల నటులు ఉండాలని అనుకుని భన్వర్‌సింగ్ షెకావత్ రోల్‌కి ఫహాద్ ఫాజిల్‌ని తీసుకున్నారని చెప్పుకొచ్చారు నారా రోహిత్. షెకావత్ పాత్రలో నారా రోహిత్ చేసి ఉంటే ఆయన ఫేట్ మారి ఉండేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. భైరవం చిత్రంలో నారా రోహిత్‌తో పాటు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్ కూడా నటించారు. ఈ ముగ్గురికిమూవీహిట్‌కావడం ఎంతో అవసరం.

# సినిమా థియేటర్స్‌పై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.. నిర్మాత దిల్ రాజు స్పందన ఇదే

థియేటర్ల బంద్ వ్యవహారంపై నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు స్పందించారు. ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా కాకుండా ఫిలిం ఛాంబర్ ద్వారా సంప్రదించాలన్న సూచన ఫిల్మ్ ఇండస్ట్రీకి శాశ్వత దిశ ఇస్తుందని పేర్కొన్నారు. అందుకే చిత్ర పరిశ్రమ ప్రభుత్వాలతో కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ దిశలో తొలి అడుగు వేసిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సగటు సినిమా ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావడంపై పవన్ కల్యాణ్ ఆలోచనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు. హాల్స్‌లో తినుబండారాలు, పానీయాల ధరలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న అభిప్రాయం అభినందనీయమన్నారు. ఈ విషయంలో అందరూ స్వాగతించి కలసికట్టుగా ముందుకు పిలుపునిచ్చారు. థియేటర్ల నుంచి ఓటీటీ వేదికలపైకి సినిమాలు త్వరగా వెళ్తుండడంపై మొగ్గుచూపుతున్నారని.. సినిమా ఎంతకాలం ఓటీటీకి వెళ్లాలనే దానిపై సైతం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుడికి బిగ్‌స్క్రీన్‌పై సినిమా చూసే అనుభూతిని అర్థవంతంగా తెలియజేయడం మనందరి బాధ్యత అన్న దిల్ రాజు.. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవడానికి మరో ముఖ్యమైన కారణం పైరసీ అని తెలిపారు. అందరూ కలసికట్టుగా పైరసీపై



పోరాడితేనే ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించగలుగుతామని చెప్పారు. ఏపీ ప్రభుత్వం సూచించిన అన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరుపాలని సూచించారు. తెలుగు సినిమా అభివృద్ధికి నిర్మాతల మండలి నుంచి అందిస్తామన్నారు. ఇదిలా ఉండగా.. ఏపీలో సినిమా థియేటర్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ దిశగా ఆయాశాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. కొత్త చిత్రాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, తమశాఖ ద్వారా చేపట్టిన చర్యలు, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు, సినిమా హాళ్ల నిర్వహణ ఇలా ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే తన సొంత చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి సంప్రదింపులు చేయాలని, ఇందులో తనమన బేధాలు పాటించవద్దని ఆదేశించారు.

# టాలీవుడ్ స్టార్ సింగర్ ఇంట్లో కరోనా కలకలం.. వైరస్ లక్షణాలు ఇవే..!


కరోనా మహమ్మారి పంజా విసురుతుంది. ఈ మహమ్మారి 2019 నుంచి 2022 వరకు ప్రపంచవ్యాప్తంగా ఎంతటి ప్రభావాన్ని చూపిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఆసియా దేశాల్లో ముఖ్యంగా సింగపూర్, హాంకాంగ్‌లో కేసులు మళ్లీ పెరుగుతుండడం, ఇప్పుడు ఇండియాలో కూడా ఇది క్రమంగా వ్యాపిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకి గురవుతున్నారు. సామాన్యులు, సెలబ్రిటీలు అనే తేడా లేకుండా దేశంలో చాలా మంది కరోనా బారిన పడుతున్నారు. దాదాపు వెయ్యికి మందికి పైగా దేశంలో కరోనా బారిన పడినట్టు తెలుస్తుంది. సినీ పరిశ్రమ విషయానికి వస్తే.. ఇటీవల మహేష్ బాబు మరదలు, ప్రముఖ బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ కు కరోనా పాజిటివ్ అని తేలింది. ఆ తర్వాత బాలీవుడ్ ప్రముఖ నటి నికితా దత్తాకు కొవిడ్-19 పాజిటివ్ అని తేలింది. ఆమెతో పాటు ఆమె తల్లికి వైరస్ సోకింది. తాజాగా టాలీవుడ్ స్టార్ సింగర్ స్మిత తల్లి కూడా ఈ వైరస్ బారిన పడింది. ఈ విషయాన్ని స్మిత తల్లి జోగుళాంబ తెలియజేస్తూ.. కరోనా కొత్త వేరియంట్ లక్షణాల గురించి ఇలా చెప్పుకొచ్చింది. ముచ్చటగా మూడు వ్యాక్సిన్లు తీసుకున్నా



మూడవ సారి కోవిడ్ నన్ను పలకరించింది. ఈ కోవిడ్ వేరియంట్ లక్షణాల గురించి చెబుతూ.. ఒక రోజు జ్వరంతో నిద్రలేచాను, రెండవ రోజు తలనొప్పి, మూడవ రోజు గొంతు నొప్పి, నాల్గవ రోజు జలుబు, ఐదవ రోజు కడుపు నొప్పి%ూ% ఇలా రోజుకొక కొత్త లక్షణం తో ఈ వేరియంట్ "సకల కళా వల్లభన్" లా ఉంది. ఏ వేరియంట్ అయినా వెళ్తూ వెళ్తూ విపరీతమైన బలహీనతను వదిలి వెళు తుంది,దాని నుండి బయట పడాలంటే చాలా సమయం పడుతుంది. అందుకే మాస్కులు బయటకు తీయండి, సురక్షితంగా ఉండండి. కేసుల్లేవు అనేది భ్రమ, ఎవరు టెస్ట్ చేయించుకోవడం లేదు అనేది వాస్తవం అంటూ స్మిత తల్లి ఎక్స్ ద్వారా తెలిపింది. ఇక వాక్సీన్ సామర్థ్యాన్ని అస్సలు తీసెయ్య లేము. వ్యాక్సిన్ శరీరం లో ఉంది కాబట్టి కోవిడ్ ఊపిరితిత్తుల దాకా వెళ్ళడం లేదు, వెళ్తే ఏం జరిగిందో గతం లో అందరూ చూసిందే అని వరుసగా ట్వీట్లు చేశారు జోగుళాంబ. ప్రస్తుతం ఈ పోస్టులు నెట్టింట వైరలవుతుండగా, ఈమె కరోనా నుంచి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# సినిమా హాళ్ల నిర్వహణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కొత్త చిత్రాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమా హాళ్ల నిర్వహణ విషయం కావచ్చు%ూ% ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే తన సొంత చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి సంప్రదింపులు చేయాలని, ఇందులో తనమన బేధాలు పాటించవద్దని స్పష్టం చేశారు. టికెట్ ధరలు, థియేటర్లలో పానీయాల ధరలపై దృష్టిప్రేక్షకులు సినిమా హాల్ వరకు రావాలంటే, టికెట్ ధర కంటే థియేటర్లలో పాప్‌కార్న్, శీతల పానీయాలు, మంచి నీళ్ల సీసాల ధరలు భారీగా ఉండటంపై ఈ



సందర్భంగా చర్చించారు. వాటి ధరలు ఎంత, ఎంతకు అమ్ముతున్నారు, వాటిలో నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్‌లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలో గుత్తాధిపత్యం నడుస్తోందని ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుందని, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుందని, ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానుల కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకోవాలని పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, 'ఆ నలుగురు' ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనుక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనుక ఒక సినీ నిర్మాత, సినిమా హాళు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని స్పష్టంగా చెప్పారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులను కావచ్చు%ూ% బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియజేయాలన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్‌మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# 'ఒక బృందావనం' మూవీ రివ్యూ: భావోద్వేగాల ప్రయాణం

సినిమా: ఒక బృందావనంతారాగణం: బాలు, షిన్నోవా, సంవిత, శుభలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా తదితరులు .దర్శకత్వం: సత్య బొత్సనిర్మాతలు: ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ కుమార్ ఇందుపూరు, వెంకట్ రెగట్టే, కిషోర్ తాటికొండబ్యానర్: సీర్ స్టూడియోస్‌సంగీతం: సన్నీ-సాకేత్‌సినిమాటోగ్రఫీ: రాజ్ నల్లివిడుదల తేదీ: మే 23, 2025టాలీవుడ్ యువ నటులు బాలు, షిన్నోవా, సాన్విత ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'ఒక బృందావనం'. ఈ సినిమాలో శు భలేఖ సుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూపాలక్ష్మి, మహేందర్, వంశీ నెక్కంటి వంటి పలువురు నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. సత్య బొత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సీర్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు నిర్మించారు. ఈ సినిమా ప్రేక్షకుల నుండి మంచి స్పందన పొందుతోంది. తాజాగా ఈ వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది రివ్యూలో చూద్దాం. కథరాజా విక్రమ్ (బాలు) ఒక ఈవెంట్ కంపెనీలో కెమెరామెన్‌గా పనిచేస్తూ, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటాడు. ఎలాగైనా అమెరికా వెళ్లి బాగా సంపాదించాలనేది అతని కల. మరోవైపు, మహి (షిన్నోవా) తన చనిపోయిన అమ్మ చేయాలనుకున్న డాక్యుమెంటరీ పూర్తి చేయాలనే లక్ష్యంతో, ఇంట్లో పెళ్లి వద్దని చెప్పి బయటకు వచ్చేస్తుంది. నైనికా (సాన్విత) అనే చిన్నారి అనాథాశ్రమంలో ఉంటుంది. ప్రతి సంవత్సరం క్రిస్మస్‌కి జోసెఫ్ (శుభలేఖ సుధాకర్) పేరు మీద ఆమెకు బహుమతులు వస్తూ ఉంటాయి. దీనితో ఎప్పటికైనా జోసెఫ్‌ను కలవాలని, తన తల్లిదండ్రులు ఎవరో తెలుసుకోవాలని నైనిక కోరుకుంటుంది. రాజా తన ప్రేమలో విఫలమై, బ్రేకప్‌తో బాధపడుతున్న సమయంలో, అతని కెమెరా నైపుణ్యాలు నచ్చి మహి తన డాక్యుమెంటరీకి కెమెరామెన్‌గా పని చేయమని అడుగుతుంది. అవసరాలకు డబ్బు కావాలి కాబట్టి రాజా వెంటనే ఒప్పుకుంటాడు. అలా రాజా, మహి ఒక డాక్యుమెంటరీ కోసం కలిసి ప్రయాణిస్తారు. ఈ క్రమంలోనే వారు నైనికను కలుసుకుంటారు. నైనిక జోసెఫ్‌ను కలవాలని




ఆశ్రమం నుంచి పారిపోవడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఆమెను జోసెఫ్ వద్దకు తీసుకెళ్తామని రాజా, మహి హామీ ఇవ్వడంతో, నైనిక వారి డాక్యుమెంటరీ వీడియోలో భాగం కావడానికి ఒప్పుకుంటుంది. అసలు మహి డాక్యుమెంటరీ దేని గురించి? రాజా అమెరికాకు వెళ్తాడా? జోసెఫ్ ఎవరు? ఆ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలియాలంటే సినిమాను థియేటర్లలో చూడాల్సిందే. విశ్లేషణ: ఒక బృందావనం సినిమా ఒక హృదయాన్ని ఉన్న సినిమాలు వస్తుంటాయి, ఈ సినిమా కూడా ఆ కోవలోకి చెందిందే. మొదటి భాగం అంతా రాజా, మహి, నైనిక పాత్రల పరిచయం, రాజా బ్రేకప్ స్టోరీ, మహి రాజా వెనక డాక్యుమెంటరీ కోసం తిరగడం, డాక్యుమెంటరీ షూటింగ్ తో కాస్త నిదానంగా సాగుతుంది. ఒక మంచి ఎమోషన్ తో ఇంటర్వెల్ వస్తుంది. రెండో భాగంలో జోసెఫ్ ని వెతుక్కుంటూ రాజా, మహి, నైనిక ప్రయాణం ఎలా సాగింది, నైనిక ఎవరు అనే అంశాలపై మంచి ఫీల్ తో సాగుతుంది. ఎటువంటి సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు ఒక పాప కోసం ప్రయాణం చేయడం అనే ఎమోషన్ బాగా కనెక్ట్ అవుతుంది. అక్కడక్కడా కాస్త సాగదీసినా ఒక మంచి ఫీల్ ఇచ్చేలా కథని నడిపించారు. ప్రేమ సన్నివేశాలు మాత్రం రెగ్యులర్ గానే అనిపిస్తాయి, చాలా సినిమాల్లో ఇలాంటి సన్నివేశాలు చూసేసాం అనిపిస్తుంది. మహిళా సాధికారత గురించి కూడా మంచి సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం సినిమాలో నటీనటులందరూ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. రాజా పాత్రలో బాలు చక్కటి నటనను కనబరిచారు. మహి పాత్రలో షిన్నోవా ఆకట్టుకునే విధంగా నటించారు. ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ చిన్నారి సాన్విత. నైనికా పాత్రలో ఆమె అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. సినిమా ఒక హృదయాన్ని ఉన్న సినిమాలు వఅలాగే, శుభలేఖ సుధాకర్, సీనియర్ నటీనటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. సాంకేతిక అంశాలుఈ ఎంతో ఉంది. దర్శకుడు సత్య బొత్స ఒక హృదయాన్ని హత్తుకునే, ఫీల్-గుడ్ కథనాన్ని ప్రేక్షకులకు అందించారు. కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు వంటి నిర్మాతలు ఎంతో నిజాయితీతో ఈ సినిమాను రూపొందించారు. రాజ్ కే నల్లి అందించిన సినిమాటోగ్రఫీ సినిమాకు గొప్ప అందాన్నిచ్చింది. ప్రతి సన్నివేశం విజువల్ గా చాలా బాగుంది. సన్నీ %ఉ% సాకేత్ అందించిన సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. ముఖ్యంగా "పసి పసి తనమే" పాట హత్తుకుంది. ముగింపుమొత్తంగా, ఒక బృందావనం ఒక హృదయాన్ని హత్తుకునే కుటుంబ ఎంటర్టైనర్. భావోద్వేగాలను చక్కగా పండించిన ఈ చిత్రం ప్రేక్షకులను కనెక్ట్ చేస్తుంది. కథనం కాస్త నెమ్మదిగా సాగినా, ఒక మంచి ఫీల్ ను అందిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి చూడదగిన ఒక మంచి సినిమా ఇది. రేటింగ్ : 2.75/5

# నా తొలి ముద్దు జీవితాంతం గుర్తు పెట్టుకుంటా: నాగ చైతన్య

అక్కినేని మూడో తరం వారసుడు నాగ చైతన్య ఎంత రిజర్వ్ డ్ గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన పెద్దగా వివాదాలలో తలదూర్చడు. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకొని ఆ తర్వాత కొన్ని కారణాల వలన విడిపోయి హాట్ టాపిక్ అయ్యాడు. అయితే గత ఏడాది చైతూ..టాలీవుడ్ హీరోయిన్ శోభితని వివాహం చేసుకున్నాడు. వీరి వివాహాన్ని అక్కినేని ఫ్యామిలీ అట్టహాసంగా నిర్వహించింది. ప్రస్తుతం శోభిత, చైతూ తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే నాగ చైతన్య తన తొలి ముద్దు ఎవరికీ ఇచ్చాడో ఓ షో ద్వారా తెలియజేస్తూ అందరికి షాక్ ఇచ్చారు. ఇటీవల రానా షోకు వెళ్లిన నాగ చైతన్య%ూ% తన తొలి ముద్దు ఎవరికి ఇచ్చిన విషయాన్ని రివీల్ చేశాడు. తన తొలి ముద్దు అనుభవం గురించి సిగ్గుపడుతూ.. స్టన్నింగ్ సమాధానం చెప్పాడు. మొదటి ముద్దు ఎప్పుడు.? ఎవరికి పెట్టావో గుర్తుందా..? అని రానా అడిగిన ప్రశ్నకు నాగ చైతన్య సమాధానం



ఇస్తూ.. తొమ్మిదో తరగతిలోనే ఓ అమ్మాయికి మొదటి ముద్దు ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య రివీల్ చేశాడు. ఆ ముద్దు తన జీవితమంతా పని చేసిందని చెబుతూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఇక గతంలో ఓ అభిమాని తన దగ్గరకు వచ్చి సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా తనకు మర్చిపోలేని జ్ఞాపకం అని చెప్పుకొచ్చాడు నాగ చైతన్య. నాగ చైతన్య చేసిన ఈ కామెంట్సే ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక శోభితని వివాహం చేసుకున్నప్పటి నుండి చైతూ తన లైఫ్‌ని సరదాగా గడుపుతున్నాడు. ఎప్పుడు బయట కనిపించినా.. వాళ్ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. ఇటీవల ఈ జంట మీడియా కంట పడింది. హైదరాబాద్ విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో మళ్లీ చర్చలు మొదలయ్యాయి. శోభిత పుట్టినరోజు దగ్గరపడుతున్న నేపథ్యంలో, ఈ సారి వీళ్లిద్దరు కలిసి హాలిడే ట్రిప్‌కి వెళ్తున్నారనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఏది ఏమైన చైతూ ఇప్పుడు చాలా జోష్‌లో కనిపిస్తున్నాడనే చర్చ మొదలైంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com